# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

FIRST TELUGU MULTIMEDIA E-PAPER





**Voice of the leader**

అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరడం నాకు సంతృప్తినిచ్చే అంశం. అభివృద్ధి చేయడం వేరు, ఎన్నికల్లో గెలవడం వేరు. విజన్ ఇచ్చే ఫలితాలకు నేటి హైదరాబాదే సాక్ష్యం. స్మార్ట్ సిటీలతో పాటు స్మార్ట్ విలేజ్‌లు కూడా రావాలి. దేశ రాజధానిని కూడా హైదరాబాద్ తీసుకెళ్లేలా ఉన్నావని నాడు వాజ్‌పేయి నాతో అన్నారు. విజన్‌తో తీసుకున్న నిర్ణయాలు, పాలసీలతో వచ్చిన ఫలితాలు నేడు కళ్లముందు కనిపిస్తున్నాయి.

- నారా చంద్రబాబునాయుడు

**యువగళం జైత్రయాత్ర**

ఇప్పటి వరకు నడిచిన దూరం: **2553.5** కి.మీ.

23-8-2023 నడిచిన దూరం: **11.2** కి.మీ.

# చంద్రయాన్-3 గ్రాండ్ సక్సెస్

## జాబిలిపై భారత జయకేతనం!

- చంద్రుని దక్షిణ ధృవంపై ల్యాండ్ అయిన మొదటి దేశం ఇండియా
- ఉత్కంఠ భరిత చివరి 17 నిమిషాలు పర్ఫెక్ట్ గా సాగిన ల్యాండింగ్ ప్రక్రియ
- నిన్న సాయంత్రం 6.04 గంటలకు జాబిలిని ముద్దాడిన విక్రమ్ ల్యాండర్
- చంద్రయాన్-3 విజయాన్ని ప్రకటించిన ఇస్రో ఛైర్మన్ సోమనాథ్
- దక్షిణాఫ్రికా నుంచి ల్యాండింగ్ ని వీక్షించిన ప్రధాని మోదీ
- ఈ విజయం వికసిత భారత శంఖానాదం అన్న ప్రధానమంత్రి
- ఇక చంద్రుడు చాలా దూరం కాదు.. ఒక టూర్ దూరమే అంటారన్న మోదీ
- ఇండియా విజయం సర్వ మానవాళి విజయం
- ఇక సూర్యునిపై దృష్టి పెడతామన్న ప్రధాని
- చంద్రయాన్ విజయంపై దేశమంతటా సంబరాలు

2




## అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరాలి

అదే నాకు అత్యంత సంతృప్తినిచ్చే అంశం: చంద్రబాబు



- అభివృద్ధి చేయడం వేరు...ఎన్నికల్లో గెలవడం వేరు!
- విజన్ ఇచ్చే ఫలితాలకు నేటి హైదరాబాద్ సాక్ష్యం
- స్మార్ట్ సిటీలతో పాటు.. స్మార్ట్ విలేజ్‌లు కూడా రావాలి
- దేశ రాజధానిని కూడా హైదరాబాద్ తీసుకువెళ్లేలా ఉన్నావ్ అని నాడు వాజ్ పేయి చమత్కరించారు
- ట్రిపుల్ ఐటీ హైదరాబాద్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా క్యాంపస్ లో నిర్వహించిన ఇంట్రాక్షన్ కార్యక్రమంలో పాల్గొన్న చంద్రబాబు నాయుడు
- ఐటీ ఇండస్ట్రీ ప్రమోషన్, నాలెడ్జ్ ఎకానమీ విషయంలో తన ఆలోచనలు, పాలసీలపై అనుభవాలను పంచుకున్న టీడీపీ అధినేత

4

## నిర్మాణ రంగానికి పూర్వ వైభవం

పరిశ్రమ హోదా కల్పించి పరుగులు పెట్టిస్తాం ● కార్మికుల సంక్షేమానికి చర్యలు

భవన నిర్మాణదారులు, కార్మిక సమాఖ్య ప్రతినిధుల సమావేశంలో లోకేష్ హామీ



5

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై జగన్ స్పష్టత ఇవ్వాలి: యనమల

- తప్పుడు లెక్కలతో కేంద్రం నుండి ఎక్కువ అప్పులు
- ఇన్ని అప్పులు చేసినా మూల ధన వ్యయంలో దేశ సగటుకన్నా బాగా తక్కువ



8

## వంశీ ఓటమే లక్ష్యం

యార్లగడ్డను నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా ప్రకటించిన నారా లోకేష్

7

## నవరత్నాల్లో కొత్తదనం మోసం మాత్రమే: నీలాయపాలెం

- పాత పథకాల పేర్లు మార్చి నవమోసాలు చేస్తున్న జగన్
- సంక్షేమం పేరుతో అప్పులు... అక్రమార్జనకు అడ్డదారులు

8



చైతన్యరథం




# చంద్రయాన్-3 గ్రాండ్ సక్సెస్

## జాబిలిపై భారత జయకేతనం!



బుధవారం.. ఆగస్టు 23, 2023. భారతీయులందరికీ చిరస్మరణీయమైన, చారిత్రాత్మకమైన శుభదినం. చందమామను ముద్దాడిన రోజు. 60సంవత్సరాల కృషి సఫలమై దీర్ఘకాలిక స్వప్నం సాకారమైన రోజు. అంతరిక్ష రంగంలో పటిమను నిరూపించుకొని, తన ఖ్యాతిని భారతదేశం దశదిశలా విస్తరించుకొని గగన శిఖరాలకు చేరుకున్న రోజు. చంద్రయాన్-3 అద్భుత విజయంతో భారతదేశం నూతన చరిత్రకు శ్రీకారం చుట్టిన శుభదినం.

ముందస్తు ప్రణాళిక మేరకు విక్రమ్ ల్యాండర్ మాడ్యూల్ బుధవారం సాయంత్రం నిర్దేశించిన 6 గంటల 4 నిమిషాలకు చంద్రుని దక్షిణధృవంపై మృదువుగా, సురక్షితంగా కాలుమోపి భారత జయకేతనాన్ని ఎగురవేసింది. శ్రీహరి కోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి జులై 17న నింగిలోకి ఎగిరి చంద్రునివైపు దూసుకుపోయిన చంద్రయాన్-3 ప్రయాణం నిన్నటి ల్యాండింగ్‌తో పూర్తి విజయాన్ని సాధించింది. విక్రమ్ ల్యాండర్,ప్రజ్ఞాన్‌రోవర్ చంద్రుని ఉపరితలంపై పరిశోధనలు ప్రారంభించాయి.

### పర్ఫెక్ట్ ల్యాండింగ్

నిర్దేశించిన ల్యాండింగ్ సమయం 6.04 నిమిషాలకు ముందుండే 17 నిమిషాలు అత్యంత ఉత్కంఠ భరితమైనవి. చంద్రుని నుండి 30కిలోమీటర్ల దూరంలో గంటకు 6వేల కిలో మీటర్ల దూరంలో భ్రమిస్తున్న ల్యాండర్ క్రమేపీ వేగాన్ని తగ్గించుకొని చంద్రుని ఉపరితలంవైపు దిగుతూ.. జాబిలికి సమాంతరంగా వాలి ఉండే పొజిషన్ నుంచి పూర్తిగా నిలువు పొజిషన్‌లోకి వచ్చి ఎటువంటి కందకాలు లేని ప్రదేశంపై ల్యాండ్ అవటం ఈ చివరి నిమిషాల్లో జరిగే ప్రక్రియలు. భూమిపై నుంచి ఎటువంటి జోక్యం, నియంత్రణ లేకుండా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ సహాయంతో తనంతట తానే విక్రమ్‌ల్యాండర్ జాబిలిపై దిగవలసి ఉంది.

బుధవారం సాయంత్రం 5.47 గంటలకు ఈ ఉత్కంఠ భరిత 17 నిమిషాలు ప్రారంభమయ్యాయి. అప్పటి నుంచి ల్యాండర్ మాడ్యుల్ ప్రతి కదలికను భూమిపై నుండి ఇస్రో శాస్త్రవేత్తలు ఎంతో ఉత్కంఠతతో గమనించారు. జాబిలిపై ల్యాండర్ దిగే ప్రక్రియ రఫ్ బ్రేకింగ్ ఫేజ్, ఆల్టిట్యూడ్ హెూల్డింగ్ ఫేజ్, ఫైన్ బ్రేకింగ్ ఫేజ్ లనే మూడు దశల్లో జరిగింది.

ల్యాండర్ ప్రతి కదలిక ఆశించిన మేరకు సాగుతుండటంతో క్రమేపి శాస్త్రవేత్తల ముఖాల్లో ఉత్కంఠత వీడి చిరుదరహాసాలు వికసించ సాగాయి. జాబిలి సమాంతర స్థితి నుంచి విక్రమ్ ల్యాండర్ పూర్తి నిలువు స్థితిని పొందినప్పుడు.. ఇక విజయం మనదేనన్న విశ్వాసంతో శాస్త్రవేత్తలు, సాంకేతిక సిబ్బంది అందరూ హర్షంతో కరతాళ ధ్వనులు చేశారు.

కచ్చితంగా సాయంత్రం 6.04 గంటలకు విక్రమ్ ల్యాండర్ జాబిలిపై దిగిన వెంటనే ఇస్రో ఛైర్మన్ ఎస్. సోమనాథ్ చంద్రయాన్-3 విజయవంతమైనట్లు ప్రకటించి.. మనం చంద్రునిపై ఉన్నామని వ్యాఖ్యానించారు.

### వైఫల్యం నుంచి విజయం వైపు

పోగొట్టుకున్నచోటే వెతుక్కోవాలన్న స్ఫూర్తితో చంద్రయాన్-2 వైఫల్యం నుంచి తగిన పాఠాలు నేర్చుకొని ఇస్రో చంద్రయాన్-3 విజయానికి పటిష్టమైన చర్యలు చేపట్టింది. 2019లో చేపట్టిన చంద్రయాన్-2 చివరి వరకు సక్రమంగా సాగి.. చివరి మూడు నిమిషాల్లో సాంకేతిక లోపాలతో ల్యాండర్ మాడ్యుల్ మృదువుగా జాబిలిపై దిగలేక విఫలమైంది. దీనికి కారణాలను పూర్తిగా విశ్లేషించి ఎన్ని అవాంతరాలు ఎదురైనా వైఫల్యం చెందకుండా ఉండే విధంగా చంద్రయాన్-3 ప్రణాళికను రూపొందించి ఇస్రో విజయం సాధించింది.

చంద్రునిపైకి మానవుని పంపే 'గగన్ యాన్' మిషన్‌లో భాగంగా మానవ రహిత చంద్రయాన్ 1, 2లను ఇస్రో చేపట్టి రెండవ ప్రయత్నంలో విజయం సాధించింది. దీంతో చంద్రునిపై భారతీయుడు కాలు మోపే దిశలో బలమైన అడుగు పడింది.

### ప్రధాని అభినందనలు

ల్యాండింగ్ చివరి నిమిషాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దక్షిణాఫ్రికా లోని జొహెనస్‌బర్గ్ నుంచి ప్రత్యక్షంగా వీక్షించారు. జీ20 దేశాధినేతల సమావేశానికి ఆయన దక్షిణాఫ్రికా వెళ్లారు.

చంద్రయాన్-3 విజయాన్ని ప్రకటించిన ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ప్రధానమంత్రిని ప్రసంగించాల్సిందిగా కోరారు. ఆనందంతో తలమునకలైన ప్రధాని ఈ విజయాన్ని ఘనంగా కొనియాడారు.ఇస్రో శాస్త్రవేత్తలు, సాంకేతిక సిబ్బంది, దేశ ప్రజలకు ఆయన అభినందనలు తెలియజేశారు.

చంద్రయాన్-3 విజయం 140 కోట్ల మంది భారతీయులకు చిరస్మరణీయమైనదని, చారిత్రాత్మక దినమని మోదీ అభివర్ణించారు. ఈ క్షణం అనిర్వచనీయమైనదని, భారతదేశానికి జయహెూ సమయమని అన్నారు. ఈ క్షణం దేశ వాసుల నూతన శక్తి, ఆత్మవిశ్వాసాలకు, చైతన్యానికి, ఉదయిస్తున్న భారతానికి ప్రతీకలని అంటూ..స్వాతంత్ర్య శత దినోత్సవ అమృత కాలంలో ఈ విజయం సాధించటం అద్భుతమని మోదీ అన్నారు.

### భూమిపై సంకల్పం - జాబిలిపై సాకారం

చంద్ర సంయోగం కోసం భూమిపై సంకల్పం తీసుకుని దాన్ని చందమామపై సాకారం చేసుకున్నామని.. నేడు మనం జాబిలిపై ఉన్నామని ప్రధాని అన్నారు. ఈ చారిత్రాత్మక సమయంలో తాను భారతీయులందరితో ఉన్నానని అన్నారు. చంద్రుని దక్షిణ ధృవంపై ల్యాండ్ కావడం ఇప్పటి వరకు ఇతరులెవరికీ సాధ్యం కాలేదని.. అది మనమే చేయగలిగామని గర్వంగా చెప్పారు.

ఇక చందమామను గురించి కొత్త కథలు చెప్పుకుంటారని ప్రధాని వ్యాఖ్యానించారు. చందమామ చాలా దూరమంటూ ఇప్పటివరకు అనేవారని.. నేటితో ఆ మామ కేవలం ఒక టూర్ దూరం మాత్రమేనని అంటారని మోదీ వివరించారు.

ఈ భారత విజయం సర్వమానవాళి విజయమని, ఒకే కుటుంబం.. ఒకే భవిత అనే నినాదాన్ని విశ్వసించే భారత్ సర్వమానవాళి శ్రేయస్సు కోసం చంద్రయాన్-3 చేపట్టి విజయం సాధించామని, దీని నుంచి ఇతర దేశాలు ప్రేరణ పొందాలని ఆయన సూచించారు. ఇక చంద్రునిపైకి మానవుని పంపడంతోపాటు సూర్యునిపై దృష్టి సారిస్తామని ప్రధాని అన్నారు. ఆదిత్య ఎల్-1 మిషన్ ని చేపట్టి సూర్యమండల రహస్యాలను కనుగొనే ప్రయత్నం చేస్తామని కూడా తెలిపారు.

చంద్రయాన్-3 విజయం వికసిత దేశంగా విలసిల్లేందుకు భారత్ చేసిన శంఖానాదమని, సమష్టిగా నవభారత నిర్మాణానికి ఈ విజయం దేశవాసుల్ని ప్రేరేపిస్తుందని ఆయన వ్యాఖ్యానించారు. అపజయాల నుంచి విజయాన్ని ఎలా సాధించాలో కూడా చంద్రయాన్-3 తెలిపిందని ప్రధాని అన్నారు.

### దేశవ్యాప్తంగా సంబరాలు

విక్రమ్ ల్యాండింగ్ ప్రక్రియను దేశవ్యాప్తంగా ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఎంతో ఉత్కంఠతతో చూసిన ప్రజలు, మిషన్ విజయవంతం కావడంతో సంబరాలు చేసుకున్నారు. మన దేశం సాధించిన ఈ ఘన విజయాన్ని ప్రతి పౌరుడు తనదిగా భావించడం దేశ ఐక్యతకు మరోసారి ప్రతీకగా నిలిచింది.

# భారత చంద్ర సంగమం - 60 ఏళ్ల కృషి ఫలితం

ప్రపంచంలో మొట్టమొదటిసారిగా చంద్రుని దక్షిణ ధృవంపై పరిశోధనల కోసం ల్యాండర్ మాడ్యుల్‌ను చంద్రయాన్-3లో భాగంగా విజయవంతంగా దించి భారత దేశం తన ఘనకీర్తిని దశదిశలా వ్యాపింపజేసుకుంది. ప్రపంచంలో ఇప్పటి వరకు అమెరికా, రష్యా, చైనాల తరువాత ఈ ఘనత సాధించిన నాల్గవ దేశంగా తన పటిమ చాటుకుని 60ఏళ్ల కృషికి ఫలితాన్ని పొందింది. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి, ఈ సుదర్ఘ అంతరిక్ష పయనంలో కొన్ని వైఫల్యాలు ఎదురైనా అకుంఠిత దీక్షతో ముందుకు సాగుతూ.. చంద్రునివైపు మనుషులతో కూడిన వ్యోమ నౌకను పంపే దిశగా బలమైన అడుగు వేసింది.

1962లో ప్రారంభమైన భారత అంతరిక్ష పరిశోధన ప్రక్రియ ప్రధాన ఉద్దేశం.. అంతరిక్షవిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని విద్య, వ్యవసాయ, కమ్యునికేషన్, రక్షణ రంగాల అభివృద్ధి ద్వారా భారతదేశ ఉన్నతికి దోహదం చేయటం. అంతరిక్ష విజ్ఞానం కేవలం కొన్ని అభివృద్ధి చెందిన దేశాల గుత్తాధిపత్యంలో ఉండటం సబబుకాదని భావించి స్వాతంత్ర్యం వచ్చిన 15ఏళ్ల తరువాత ఇండియా అంతరిక్ష పరిశోధనలపై దృష్టి సారించింది. ఉపగ్రహాలు, రాకెట్ల తయారీకి సంబంధించిన పలువిషయాలపై క్రమేపి పట్టు సాధిస్తూ.. నేడు చంద్రునిపైకి మానవుని పంపగలిగే స్థితికి చేరుకుంది.

ఈ సుదీర్ఘ ప్రయాణంలో పలు ప్రయోజనాలను అందించే వివిధరకాల ఉపగ్రహాలను, వాటిని అంతరిక్షంలోకి పంపే సామర్థ్యకల రాకెట్ల తయారీలోనూ ఘనవిజయం సాధించగలిగింది ఇండియా.

### ఇస్రో రూపొందించిన ప్రధాన ఉపగ్రహాలు, రాకెట్లు

1975లో ఆర్యభట ఉపగ్రహ నిర్మాణంతో ప్రారంభించి ఏటీఎస్, భాస్కర, ఆపిల్, ఐఆర్ఎస్, ఇన్శాట్, జీశాట్, రిసోర్స్ శాట్, కార్టోశాట్, ఓషన్‌శాట్,యూత్ శాట్ వంటి ఉపగ్రహాల సీరీస్‌ను భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) రూపొందించి, ప్రయోగించింది.

ఉపగ్రహాలను వివిధ ఎత్తుల్లో అంతరిక్ష కక్ష్యల్లోకి ప్రవేశపెట్టగలిగిన రాకెట్లను(లాంచ్ వెహికల్స్)దేశీయపరిజ్ఞానంతో తయారు చేయటంలోకూడా భారత్‌విజయం సాధించింది. మధ్యస్థాయి కక్ష్యల్లోకి ఉపగ్రహాలను ప్రవేశపెట్టగలిగే పోలార్ శాటలైట్ లాంచ్ వెహికల్స్(పీఎస్ఎల్‌వీ), దూరపు కక్ష్యల్లోకి ప్రవేశపెట్టగలిగే జియో స్టేషనరి లాంచ్ వెహికల్స్‌ను (జీఎస్ఎల్ వీ) నిర్మించగల సత్తాను ఇస్రో సాధించగలిగింది.

### ఉపగ్రహాల లక్ష్యాలు

ఇస్రో ప్రధానంగా రిమోట్ సెన్సింగ్ మరియు ఇన్శాట్ సీరీస్‌ల ఉపగ్రహాలను రూపొందించి ప్రయోగించింది.వీటి ద్వారా వాతావరణ మార్పులు(వెదర్ ఫోర్ కాస్టింగ్), విపత్తుల ముందస్తు సూచన మరియు నిర్వహణ, జియో ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్, నేవిగేషన్, కార్టోగ్రఫి(మ్యాపుల రూపకల్పన), టెలికమ్యూనికేషన్స్, టీవీ బ్రాడ్ కాస్టింగ్, దూరవిద్య, టెలీమెడిసన్ వంటి పలురంగాలకు సంబంధించిన సేవలు అందజేయబడుతున్నాయి. 1975లో ఆర్యభట ఉపగ్రహంతో ప్రారంభమై ఇప్పటివరకు ఇస్రో దాదాపు 125 ఉపగ్రహాలను తయారుచేసి ప్రయోగించగలిగింది.

### భారత అంతరిక్ష విజయంలోని కొన్ని ప్రధాన ఘట్టాలు:

1. 1962-అంతరిక్ష పరిశోధనకు భారత జాతీయ కమిటీ ఏర్పాటు
2. 1969-భారతీయ అంతరిక్ష పరిశోధ నా సంస్థ స్థాపన
3. 1972-డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, భారత ప్రభుత్వం ఏర్పాటు
4. 1972-మొదటి భారత ఉపగ్రహాన్ని సోవియట్ రష్యా రాకెట్ ద్వారా ప్రయోగానికి కేంద్రం ఆమోదం
5. 1975-ఆర్యభట ఉపగ్రహం ఉపయోగం
6. 1979-భాస్కర 1 ఉపగ్రహ ప్రయోగం
7. 1980-మొదటి లాంచ్ వెహికల్ రాకెట్ ఎస్ఎల్ వి-3 రూపకల్పన
8. 1980-రోహిణీ ఉపగ్రహంప్రయోగం
9. 1981-యాపిల్ ఉపగ్రహ ప్రయోగం -కమ్యూనికేషన్ ఉపగ్రహాలకు నాంది
10. 1982-మొదటి ఇన్శాట్ ఉపగ్రహం - ఇన్శాట్ -1ఏ ప్రయోగం-విఫలం
11. 1983-ఇన్శాట్-1బి ఉపగ్రహ ప్రయోగం
12. 1983-భాస్కర-2 ఉపగ్రహప్రయోగం
13. 1984-2007:వివిధ కేటగిరీల్లో పెం చిన బరువుతో ఉపగ్రహాల రూపకల్ప న, ప్రయోగంటీ పిఎస్ఎల్వీ, జీఎస్ ఎల్వీ రాకెట్ల రూపకల్పన
14. 2008-చంద్రయాన్-1 ప్రయోగం.. చంద్రుని ఉపరితలంపై రసాయనిక, ఖనిజ సంబంధిత, భూగర్భ విషయా ల పరిశోధనకు చేపట్టిన ప్రాజెక్టు సఫలం
15. 2016-స్క్రామ్ జెట్ ప్రాజెక్టు: హైడ్రోజన్ ఇంధనంగా సూపర్‌సోనిక్ ఇంధన వినియోగంతో దీర్ఘకాలిక అంతరిక్ష ప్రయాణాలకు రాకెట్‌లను తిరి గి ఉపయోగించుకునే దిశలో విజయ వంతంగా ప్రయోగం
16. 2019-చంద్రయాన్-2 ప్రయోగం-చివరి క్షణాల్లో విఫలం
17. 2023-చంద్రయాన్-3 ప్రయోగం-ఘనవిజయం
18. 2024-25 గగన్ యాన్: చంద్రయాన్-2, చంద్రయాన్-3 మానవ రహిత వ్యోమ నౌకలను చంద్రునిపైకి పంపిన తరువాత.. ముగ్గురు మను షులతో కూడిన వ్యోమనౌకను మూడు రోజులపాటు పరిశోధనలకు జాబిలి పైకి పంపటం.జపాన్ సాంకేతిక సహకారంతో లూపాస్ పేరిట ఈ మిషన్‌ను చేపడతారు.

చైతన్యరథం

# అభివృద్ధి ఫలాలు ప్రజలకు చేరాలి

## అదే నాకు అత్యంత సంతృప్తినిచ్చే అంశం: చంద్రబాబు





హైదరాబాద్: దార్శనికత(విజన్)తో తీసుకున్న నిర్ణయాలు, పాలసీలతో వచ్చిన ఫలితాలు నేడు కళ్లముందు కనిపిస్తున్నాయని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అన్నారు. విజన్ ఇచ్చే ఫలితాలకు నేటి హైదరాబాద్ సాక్ష్యం అని ఆయన చెప్పారు. నేడు తెలంగాణ దేశంలో ఎక్కువ తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రంగా ఆవిర్భవించడానికి నాడు ఇక్కడ జరిగిన అభివృద్ధే కారణం అని చంద్రబాబు అన్నారు. ట్రిపుల్ఐటీ హైదరాబాద్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో భాగంగా క్యాంపస్‌లో బుధవారం నిర్వహించిన ఇంట్రాక్షన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ... ఎన్నికల్లో గెలవడం వేరు.. అభివృద్ధి చేయడం వేరు అని ఆయన అభిప్రాయ పడ్డారు. నాడు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా హైదరాబాద్‌ను ఎంతో అభివృద్ధి చేశామని... అయినా 2004 ఎన్నికల్లో తాము ఓడిపోయామని చంద్రబాబు అన్నారు. అందుకే అభివృద్ధిని,ఎన్నికల ఫలితాలను పోల్చి చూడనని చంద్రబాబు అన్నారు. ప్రజలకు అభివృద్ధి ఫలాలు చేరడం నాకు అత్యంత సంతృప్తినిస్తుందని అన్నారు.దేశంలో స్మార్ట్ సిటీలతో పాటు... స్మార్ట్ విలేజ్‌లు కూడా రావాలి అనేది తన అభిమతం అని చంద్రబాబునాయుడు అన్నారు. నాడు రాష్ట్రం కోసం అనేక అంశాల్లో ప్రధాని వాజ్‌పేయిపై ఒత్తిడి తెచ్చేవాడిని అని... నిన్ను చూస్తుంటే దేశ రాజధానిని కూడా హైదరాబాద్ తీసుకువెళ్లేలా ఉన్నావ్ అని నాడు వాజ్‌పేయి చమత్కరించేవారని గతాన్ని గుర్తు చేసుకున్నారు.ఐటీ అనేది నాలెడ్జ్ ఎకానమీకి వెన్నుముక అవుతుందని నాడే గుర్తించాను. దీనిలో భాగంగానే ఐటీ సంస్థలను ప్రోత్సహించాము. ఐటీ సంస్థల్లో పని చేయడానికి అవసరమైన నిపుణులైన యువత కోసం ఐఐఐటీ వంటి సంస్థలను హైదరాబాద్ లో ఏర్పాటు చేశాను. రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ కాలేజీను అందుబాటులోకి తెచ్చాను. దీంతో నిపుణుల లభ్యత పెరిగింది. ఐఎస్‌బీ, ఐఐఐటీ, నల్సార్ వంటి సంస్థలు తీసుకువచ్చాం. రెగ్యులర్ గ్రాడ్యుయేషన్ కోర్సులు, రెగ్యులర్ ఇంజనీరింగ్ కాకుండా... ఐటీ సంస్థలకు కావాల్సిన నిపుణులను తయారు చేయడానికి ప్రత్యేకంగా వీటిని తీసుకువచ్చాం. ట్రిపుల్ ఐటీ ఆవిర్భావం సందర్భంగా సీఎం హోదాలో నన్ను చైర్మన్ గా ఉండమన్నారు. కానీ ఆ రంగ నిపుణులు దానికి హెడ్ గా ఉండడమే కరెక్ట్ అని చెప్పాను. రాజకీయాలు, పదవులు శాశ్వతం కాదు.. ఇటువంటి సంస్థలకు మేం అధిపతులుగా ఉండకూడదు అని చెప్పాను అని చంద్రబాబు నాయుడు నాటి అనుభవాలను పంచుకున్నారు. నాడు నేను స్థాపించిన ఈ ట్రిపుల్ ఐటి టాప్ 10 సంస్థల్లో స్థానం పొందడం పై నేను ఎంతో గర్వంగా ఉన్నాను. ముందు మైక్రోసాఫ్ట్ సంస్థను హైదరాబాద్ తీసుకువచ్చాము. మైక్రోసాఫ్ట్ వస్తే అన్ని సంస్థలు వస్తాయని గ్రహించాను. దాని కోసమే బిల్ గేట్స్‌ను ప్రజెంటేషన్ ద్వారా మెప్పించి మైక్రోసాఫ్ట్ తీసుకువచ్చాను. మైక్రోసాఫ్ట్ డెవలప్మెంట్ సెంటర్ ను పెట్టాలని గట్టిగా కోరాను. భారతీయులకు ఐటీలో ఉన్న నైపుణ్యం వివరించాను. మూడు నాలుగు మీటింగ్ ల తరవాత బిల్ గేట్స్ హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ సెంటర్ పెట్టారు. దీంతో హైదరాబాద్ లో ఐటీ కంపెనీలు వరుస కట్టాయి అని చంద్రబాబు నాయుడు చెప్పారు. నేను హైదరాబాద్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను. కానీ 2004 ఎన్నికల్లో మేం ఎన్నికల్లో ఓడిపోయాం. ఎన్నికల్లో గెలవడం వేరు.. అభివృద్ధి, ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలు నిర్వహించడం వేరు అని చంద్రబాబు అన్నారు. ఎయిర్ పోర్ట్, ఔటర్ రింగ్ రోడ్, సంస్థల ఏర్పాటు అనేది అంత సులువుగా జగరలేదు. అవి ఎలా వచ్చాయో, ఎవరు తెచ్చారు అనేది ఇప్పుడు ఎవరికీ తెలియకపోవచ్చు.. కానీ ప్రజలకు ఉపయోగపడుతున్న విధానం నాకు సంతృప్తి నిస్తుంది. అది నా మనసుకు ఆనందాన్ని ఇస్తుంది అన్నారు. నాడు కేంద్రం పై ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి సంస్థలు తెచ్చాను. మీరు నాకు డబ్బు ఇవ్వాల్సిన పని లేదు.. పాలసీలు తీసుకురండి అని మాత్రమే నాడు కేంద్రాన్ని కోరాను. ఆ పాలసీల ద్వారా ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్టువంటి సంస్థలను తీసుకువచ్చాను. అనేక సవాళ్లను ఎదుర్కొని నాడు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు తెచ్చాను. పీపీపీ విధానంలో అనేక ప్రాజెక్టులకు రూపకల్పన చేశాను అని చెప్పారు. నాడు జీనోం వ్యాలీ నా హయాంలోనే ఏర్పాటు అయ్యింది. ఇప్పుడు కరోనాకు దాని నుంచే వ్యాక్సిన్ వచ్చింది. ఐఎస్‌బీని హైదరాబాద్‌కు తీసుకురావడానికి చాలా శ్రమించాను. అత్యుత్తమ ప్రభుత్వ పాలసీల వల్లనే నాడు ఐఎస్‌బీ హైదరాబాద్ వచ్చింది. ఫార్మా ఎక్స్ పోర్ట్ కౌన్సిల్ కూడా గట్టి ప్రయత్నం ద్వారా హైదరాబాద్ వచ్చింది. విజన్ తో అద్భుత ఫలితాలు సాధించవచ్చు. అందుకే విజన్-2047ను ప్రతిపాదించాను. విజన్ 2020 ద్వారా 20 ఏళ్లలో సాధించిన ఫలితాలు మన కళ్లముందు ఉన్నాయి. భారత దేశానికి ఉన్న యువశక్తిని సమర్థవంతంగా వినియోగించుకోవాలి. ఇతర దేశాలకంటే మనకు ఉన్న ఉన్న సౌలభ్యం, బలం శక్తివంతమైన యువత ఉండడం. దీన్ని ఉపయోగించుకుంటే మంచి ఫలితాలు వస్తాయి. 2002లో జరిగిన జాతీయ క్రీడలకు ప్రత్యేక క్రీడా గ్రామాలు నిర్మించాము. తరువాత ఆఫ్రో ఏషియన్ గేమ్స్ వచ్చాయి. ఇక్కడ చేసిన మౌలిక సదుపాయాల వల్ల సమర్థవంతంగా క్రీడలు నిర్వహించాం. ఒలంపిక్ క్రీడలు కూడా నిర్వహించే సమర్థత దేశానికి ఉందని నేను నమ్ముతాను. అదే విషయం నాడు చెప్పాను అని చంద్రబాబు అన్నారు. రెస్ట్, ఫుడ్, వర్క్ ను సమన్వయం చేసుకోవడం ద్వారా మంచి జీవితాన్ని పొందవచ్చు. అందుకే న్యూట్రీఫుల్ అనే యాప్ ను సిద్ధం చేశాం. దీని నుంచి 80 వేల మంది సేవలు పొందుతున్నారు. దీన్ని మరింత విస్తరిస్తాం అని చంద్రబాబు వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఫ్యాకల్టీ అడిగిన పలు ప్రశ్నలకు చంద్రబాబునాయుడు సమాధానాలు చెప్పారు. ఇక్కడ చదువుకుంటున్న వారంతా ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలని సూచించారు. తద్వారా ప్రజలకు తక్కువ ఖర్చుతో సేవలు అందించే వీలు ఉంటుందని చంద్రబాబు నాయుడు చెప్పారు. హైదరాబాద్ ట్రిపుల్ ఐటీని ఉత్తమమైన సంస్థగా నడుపుతున్న యాజమాన్యానికి చంద్రబాబు అభినందనలు తెలిపారు. సమావేశానికి ప్రొఫెసర్ రాజిరెడ్డి సమన్వయ కర్తగా వ్యవహరించారు.



## చంద్రుడిపై కాలిడిన భారత్

### చరిత్ర సృష్టించాం: చంద్రబాబు

మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు ట్విట్టర్ మాధ్యమంగా ఇస్రోకి అభినందనలు తెలిపారు. చంద్రుడిపై భారత్ కాలుమోపింది..ఈ రోజు మనమంతా చరిత్ర సృష్టించామని అన్నారు. చంద్రుని దక్షిణ ధ్రువంపై చంద్రయాన్ విజయవంతంగా ల్యాండ్ అయ్యిందని, ఈ ఘనతను సాధించిన ఏకైక అంతరిక్ష సంస్థగా ఇస్రో అవతరించిందని కొనియాడారు. భారతదేశ అంతరిక్ష పరిశోధన కార్యక్రమాన్ని చంద్రునిపైకి, ఇంకా వెలుపలకు తీసుకెళ్లాలనే ఇస్రో శాస్త్రవేత్తల అచంచలమైన స్ఫూర్తిని, దృఢ



సంకల్పానికి నేను వందనం చేస్తున్నానన్నారు. దేశ అనంతయానానికి ఇది ప్రారంభం అన్నారు.

## చరిత్ర సృష్టించిన ఇస్రో శాస్త్రవేత్తలు!

### బాలకృష్ణ అభినందనలు

చంద్రుని దక్షిణ ధృవంపై కాలుమోపిన చంద్రయాన్-3 విజయవంతం పట్ల ఇస్రో శాస్త్రవేత్తలకు టీడీపీ నాయకుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అభినందనలు తెలిపారు. చంద్రయాన్-3 విజయవంతంగా ప్రయోగించి చంద్రుడిపై ఉన్న ఆసక్తికర అంశాలను మానవాళికి అందించడంలో ఇస్రో శాస్త్రవేత్తలు ముందడుగు వేశారు. చంద్రుడిపై నివాస యోగ్యత, నీటి లభ్యత, జీవరాసుల మనుగడకు సంబంధించిన సమాచారం ప్రపంచానికి చేరవేయడంలో



భారతదేశం ముందుంటుంది. ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిన భారత శాస్త్రవేత్తలకు, శాస్త్రవేత్తలను ప్రోత్సహించిన భారత ప్రభుత్వానికి శుభాకాంక్షలు. శాస్త్ర సాంకేతిక, భౌగోళిక, చంద్రమండల, అంతరిక్ష రంగాల్లో భారత్ గణనీయమైన అభివృద్ధి సాధించాలని కోరుకుంటున్నాను. 140కోట్ల భారతీయుల కలను సాకారం చేసిన భారత శాస్త్రవేత్తలకు మరొక్కసారి శుభాభినందనలని బాలకృష్ణ ట్వీట్ చేశారు.

# నిర్మాణ రంగానికి పూర్వ వైభవం

- పరిశ్రమ హెూదా కల్పించి పరుగులు పెట్టిస్తాం
- కార్మికుల సంక్షేమానికి చర్యలు
- భవన నిర్మాణదారులు, కార్మిక సమాఖ్య ప్రతినిధుల సమావేశంలో లోకేష్ హామీ



గన్నవరం: టీడీపీ అధికారంలో రాగానే మెరుగైన ఇసుక పాలసీ ద్వారా నిర్మాణరంగాన్ని మళ్లీ పట్టాలెక్కిస్తామని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రకటించారు. నాలుగేళ్ల విధ్వంసక పాలనలో ఛిద్రమైన నిర్మాణరంగానికి పరిశ్రమ హెూదా కల్పించి మళ్లీ గత వైభవం తెస్తామన్నారు. జగన్ ప్రభుత్వం నిర్మాణరంగంపై అడ్డగోలుగా పెంచిన పన్నులు తగ్గిస్తాం. అభివృద్ధి వికేంద్రీకరణ మా అజెండా, రాష్ట్రంలోని అన్ని నగరాలను అభివృద్ధిచేస్తామని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గం చినఅవుటపల్లి ఎస్ఎం కన్వెన్షన్ హాలు వద్ద బుధవారం ఉదయం ఏపీ భవన నిర్మాణదారులు, కార్మిక సమాఖ్య ప్రతినిధులు యువనేత లోకేష్ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సమాఖ్య ప్రతినిధులు మాట్లాడుతూ... నిర్మాణరంగం, దాని అనుబంధ పరిశ్రమలైన స్టీలు, సిమెంటు, టైల్స్, టింబర్, వైర్లు తదితర 250 రంగాలకు ఊతమిచ్చి, లక్షలాది కార్మికులకు ఉపాధి కల్పిస్తుందన్నారు. వ్యవసాయం తర్వాత అత్యధికంగా జీవనం సాగిస్తున్నది నిర్మాణరంగం పైనే. గత నాలుగేళ్లలో రాష్ట్రంలో తీవ్రంగా నష్టపోయింది నిర్మాణరంగమే. చాలామంది బిల్డర్లు, కార్మికులు, ఏజంట్లు హైదరాబాద్ వలసవెళ్లారు. ఒక్క విజయవాడ నగరం నుంచే లక్షమంది వలసబాట పట్టటంతో నిర్మాణరంగం కుప్పకూలింది. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో పెద్దఎత్తున నిర్మాణాలు సాగడంతో హైదరాబాద్ నుంచే ఇక్కడకు కార్మికులు తరలివచ్చారు. గతంలో ఒక వెలుగు వెలిగిన నిర్మాణరంగాన్ని మీరు అధికారంలోకి వచ్చాక మళ్లీ బలోపేతం చేయండి. నిర్మాణరంగానికి పరిశ్రమ హెూదా కల్పించండి. దీనిద్వారా బ్యాంకు లోన్లకు అవకాశం కలిగి ఈ రంగానికి ఊతమిస్తుంది. ఉచిత ఇసుక పాలసీ లేదా టన్ను 100 రూపాయలకు ఇచ్చేలా చర్యలు తీసుకోండి. దీనివల్ల పేద, మధ్యతరగతి వారికి వెసలుబాటు కలుగుతుంది. ఆగిపోయిన అభివృద్ధి చక్రం మళ్లీ గాడిలో పడుతుంది. భారీగా పెంచిన స్టాంపు డ్యూటీ తగ్గించండి, దీనివల్ల క్రయ,విక్రయాలు ఊపందుకొని రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం కూడా పెరుగుతుంది. రాష్ట్రంలో 40లక్షలమంది నిర్మాణ కార్మికులు ఉన్నారు. పనిచేసే సమయంలో ప్రమాదాలు సంభవిస్తే వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. రూ.10లక్షల ప్రమాద బీమా కల్పించండి. రాష్ట్రంలో 3లక్షలమంది నిరుద్యోగ యువత రియల్ ఎస్టేట్ ఏజంట్లుగా ఉపాధి పొందుతున్నారు. అసంఘటిత రంగంలో ఉన్న వీరికి రెరా ద్వారా గుర్తింపు కార్డులు ఇచ్చి, ఈఎస్ఐ, ఆరోగ్యబీమా కల్పించండి.

ఈ సమస్యలపై స్పందించిన నారా లోకేష్ మాట్లాడుతూ... జగన్మోహన్ రెడ్డి ధనదాహం 40లక్షల మంది భవన నిర్మాణ కార్మికులను రోడ్డున పడేసిందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తరువాత నిర్మాణ రంగానికి తిరిగి పూర్వ వైభవం తెస్తామన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామన్నారు. అక్రమ సంపాదన కోసం లక్షలాది కార్మికుల జీవితాలను చీకటిమయం చేసిన దుర్మార్గుడు జగన్. గత 51నెలల్లో ఇసుకపై జగన్ అండ్ కో రూ.10వేల కోట్లరూపాయలకు పైగా దోచుకున్నారు. జగనాసురుడి ఇసుక దాహం కారణంగా అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 61మంది అమాయకులు బలయ్యారు. పనులు కోల్పోయి రాష్ట్రంలో వందలాది కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. భవననిర్మాణ కార్మికుల సంక్షేమనిధి సొమ్ము రూ.2వేల కోట్లను జగన్ ప్రభుత్వం దొంగిలించింది. టీడీపీ అధికారంలో రాగానే మెరుగైన ఇసుక పాలసీ ద్వారా నిర్మాణరంగాన్ని మళ్లీ పట్టాలెక్కిస్తాం. ఎక్కువమందికి ఉద్యోగాలు కల్పించే రంగాలకు రాయితీలు, ప్రోత్సాహకాలు ఇవ్వాలన్నది మా విధానం. నిర్మాణరంగాన్ని బలోపేతం చేయడానికి అవసరమైన అన్ని రాయితీలు కల్పిస్తాం. బిల్డింగ్ మెటీరియల్ ధరలు తగ్గించేలా చర్యలు తీసుకుంటాం. కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా గతంలో అమలుచేసిన సంక్షేమ కార్యక్రమాలను పునరుద్ధిస్తాం, ప్రమాదంలో మృతిచెందిన కార్మికులను చంద్రన్న బీమా ద్వారా ఆదుకుంటామని లోకేష్ స్పష్టం చేశారు.

## యువనేత నారా లోకేష్ సెల్ఫీ ఛాలెంజ్

### ఇంకెంతమంది తాళిబొట్లు తెంచుతావ్ జగన్?!

మాటతప్పుడు, మడమతిప్పుడుకు బ్రాండ్ అంబాసిడర్ జగన్‌రెడ్డి. ఇది గన్నవరం నియోజకవర్గం చినఅవుటపల్లిలో జగన్ సర్కారు ఏర్పాటు చేసిన లిక్కర్ వాకిన్ స్టోర్. ఎన్నికల సమయంలో మద్యనిషేధం చేస్తానని చెప్పి, అధికారంలోకి వచ్చాక ఆ పని చేయక పోగా... రకరకాల పేర్లతో వీధికొక మద్యం దుకాణాన్ని ఏర్పాటుచేసి మందుబాబులను మత్తులో ముంచుతున్నాడు. జే-బ్రాండ్ల మద్యంతో రాష్ట్రంలోని లక్షలాది మహిళల తాళి బొట్లు తెంచుతూ తాడేపల్లి ప్యాలెస్ ఖజానా నింపుకుంటున్నాడు. మద్యనిషేధం చేశాకే మళ్లీ ఓట్లడుగుతానని చెప్పిన నువ్వు ఏ మొఖం పెట్టుకొని జనం వద్దకు వెళతావ్ జగన్మోహన్ రెడ్డీ?!




## రోజంతా కష్టపడినా కుటుంబాన్ని నడపడం కష్టంగా ఉంది: టీషాపు నిర్వాహకులు

గన్నవరం నియోజకవర్గం పాదయాత్ర చేస్తున్న యువనేత లోకేష్ తేలప్రోలులో జాతీయ రహదారి పక్కన ఓ టీకొట్టులో టీతాగి షాపు నిర్వాహకులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా టీ షాపు నిర్వాహకులు ధనరాజు, నాగమణి మాట్లాడుతూ... పెరిగిన గ్యాస్, ముడిసరుకుల ధరలతో వ్యాపారం లాభసాటిగా లేదు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలు, కరెంటు ఛార్జీలతో బతుకుబండి లాగడం భారంగా ఉంది. భార్యాభర్తలం రోజంతా కష్టపడినా కుటుంబాన్ని నడపడం కష్టంగా మారింది. ధరలను అదుపుచేస్తే మాలాంటి వారికి ఉపశమనంగా ఉంటుందని ధనరాజు, నాగమణి చెప్పారు.





### ధరలను అదుపుచేసి అన్ని వర్గాలకు అండగా నిలుస్తాం

జగనాసురుడి పాలనలో సామాన్య ప్రజలు కడుపునిండా భోజనం, కంటినిండా నిద్రపోయే పరిస్థితులు లేవు. నాలుగేళ్లలో 9సార్లు విద్యుత్ ఛార్జీలు, 3సార్లు ఆర్టీసీ చార్జీలు పెంచి సామాన్య ప్రజల నడ్డివిరిచాడు. దేశంలో ఎక్కడా లేనివిధంగా అత్యధికంగా పెట్రోలు, డీజిల్ ధరలు ఏపీలో మాత్రమే ఉన్నాయి. పేదల కష్టం తెలుసుకున్నాకే చంద్రబాబునాయుడు ప్రతిఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలని నిర్ణయించారు. మహాశక్తిలో భాగంగా ఆడబిడ్డ నిధి కింద ప్రతి నెల రూ.1500 రూపాయలు ఉచితంగా ఇవ్వబోతున్నారు. రాబోయే చంద్రన్న ప్రభుత్వం ధరలను అదుపుచేసి అన్నివర్గాల ప్రజలకు అండగా నిలుస్తుంది.

# గన్నవరం నియోజకవర్గం హోరెత్తిన యువగళం!





గన్నవరం: అరాచక పాలనను అంతమొందించడమే లక్ష్యంగా యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర గన్నవరం అసెంబ్లీ నియోజక వర్గంలో హోరెత్తుతోంది. 192వరోజు యువగళం పాద యాత్ర చిన అవుటపల్లి ఎస్ఎం కన్వెన్షన్ హాలు నుంచి ప్రారంభం కాగా, అడుగ డుగునా జనం పెద్దఎత్తున రోడ్ల పైకి వచ్చి యువనేతకు సంఘీ భావం తెలిపారు. తొలుత క్యాంప్ సైట్‌లో భవన నిర్మాణదారులు, కార్మికుల సమాఖ్య ప్రతినిధులు యువనేతను కలిసి తమ కష్టాలు చెప్పుకున్నారు. అనంతరం పార్టీ నేత యార్లగడ్డ వెంకట్రావు నేతృత్వంలో పెద్దఎత్తున వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. తర్వాత నిర్వహించిన గన్నవరం నియోజకవర్గ సమన్వ య కమిటీ సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ...నాలుగేళ్ల మూడు నెలలుగా పార్టీ కోసం కార్యకర్తలు, నాయకులు అహర్నిశలు కష్టపడ్డారు. మీ కష్టం, మీ పోరాటం వృథా కానివ్వను. వంశీ పార్టీని వదిలి వెళ్లిన తర్వాత బచ్చుల అర్జునుడు పార్టీ కోసం తన చివరి శ్వాస వరకు కష్టపడ్డారు. అర్జునుడు కుటుంబానికి అన్యాయం జరగదు. అర్జునుడు మరణించిన తర్వాత నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి దేవినేని అపర్ణ, చందూలు పాటుబడ్డారంటూ వారి సేవలను అభినందించారు. 2024 ఎన్నిక లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం పాదయాత్ర ప్రారంభించిన లోకేష్.. చినఅవుటపల్లి, ఆత్కూరు, పొట్టిపాడు మీదుగా అంపాపురం శివారు విడిది కేంద్రానికి చేరుకున్నారు. 192వరోజు యువనేత లోకేష్ 11.2 కి.మీ.ల పాదయాత్ర చేశారు. ఇప్పటివరకు యువగళం పాదయాత్ర 2553.5 కి.మీ.ల మేర పూర్తయింది. గురువారం నాడు యువగళం పాదయాత్ర మీర్జాపురం వద్ద నూజివీడు అసెంబ్లీ నియోజకవర్గంలోకి ప్రవేశించనుంది.







### కోపరేటివ్ బ్యాంకు గోల్‌మాల్‌లో ఇంకా రూ. 2కోట్లు రావాలి: ఆత్కూరు గ్రామస్తులు

గన్నవరం నియోజకవర్గం ఆత్కూరు కోఆపరేటివ్ బ్యాంకు బాధితులు యువనేత నారా లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. 2022 మే నెలలో ఆత్కూరు కోపరేటివ్ బ్యాంకు ఉద్యోగులు, అధికారులు రూ.3కోట్లు గోల్ మాల్ చేశారు. నష్టపోయిన బాధితుల్లో నలుగురు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. 150 కుటుంబాలు బ్యాంకు ఉద్యోగుల నిర్వాకానికి మోసపోయాయి. గ్రామస్తులు చేసిన పోరాట ఫలితంగా కోటి రూపాయలు తిరిగి రాబట్టగలిగాం. మిగిలిన డబ్బులు ఎన్ని పోరాటాలు చేసినా తిరిగి ఇవ్వడం లేదు. 2014-19 మధ్య గ్రామంలో సుమారు రూ.80కోట్ల విలువైన పనులను చేపట్టాం. గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించుకుంటే ప్రస్తుత ప్రభుత్వం సిబ్బందిని ఇవ్వడంలేదు. జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద ఇండోర్ స్టేడియం కడితే దాన్ని గోడౌన్, ప్రైవేటు కార్యక్రమాల కోసం ఎమ్మెల్యే అనుచరులు వాడుతున్నారు. ఏలూరు కాలువపై రూ.11కోట్లతో వంతెన పనులు మొదలుపెడితే ప్రస్తుత ప్రభుత్వం పనులు నిలిపేసింది. మూడు అంతస్తుల మోడల్ పోలీసు స్టేషన్ నిర్మాణం చేపడతే వైసీపీ ప్రభుత్వం పనులు మధ్యలో ఆపేసింది. గ్రామంలో 150రేషన్ కార్డులు, పెన్షన్లను వైసీపీ ప్రభుత్వం కుంటిసాకులతో రద్దుచేసింది. ఇంటి పట్టాలు ఎమ్మెల్యే అనుచరులే తీసుకున్నారు తప్ప అర్హులకు ఇవ్వలేదు. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యలను పరిష్కరించాలి.

### దోపిడీ సొమ్ము రాబట్టి డబ్బుకొట్టేసిన దొంగలను జైలుకు పంపుతాము



లక్షకోట్ల ప్రజాధనాన్ని దోచేసి 16నెలలు చిప్పకూడు తిన్న గజదొంగ ప్రజల ఆస్తులకు ఎలా రక్షణకల్పిస్తారు? వైసీపీ దొంగలు సహకార బ్యాంకులను సొంత జాగీరుల్లా మార్చుకొని అడ్డగోలు దోపిడీకి తెరలేపారు. అధికారంలోకి వచ్చాక ఆత్కూరు కోఆపరేటివ్ సొసైటీలో డబ్బుకొట్టేసిన దొంగలను జైలుకుపంపి, దోపిడీ సొమ్ము రాబట్టి బాధితులకు న్యాయం చేస్తాం. ఆత్కూరు గ్రామంలో నిలచిపోయిన అభివృద్ధి పనులన్నీ పూర్తిచేస్తాం. వైసీపీ ప్రభుత్వం అక్రమంగా తొలగించిన పెన్షన్లు, రేషన్ కార్డులను పునరుద్ధరిస్తాం. ఇల్లులేని ప్రతి పేదవాడికి పక్కా ఇల్లు నిర్మించి ఇస్తాం.గన్నవరం నియోజకర్గంలో పేట్రేగిపోతున్న అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపుతాం.

### రోడ్లు, డ్రైనేజీలు లేవు: ఎన్.అప్పారావుపేట గ్రామస్తులు



గన్నవరం నియోజకవర్గం పొట్టిపాడులో నారయ్య అప్పారావుపేట గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. మా గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు లేవు. డ్రైనేజీ నీరు పొంగి రోడ్లపై ప్రవహిస్తోంది. వర్షాలు పడితే మా గ్రామంలో టూ వీలర్స్ తిరిగే పరిస్థితి లేదు. గ్రామంలో రోడ్లు సరిగా లేక స్కూల్ బస్సులు కూడా రావడం లేదు. త్రాగునీటి కోసం పక్క గ్రామాలకు వెళ్లాల్సిన దుస్థితి ఉంది. మా గ్రామాన్ని ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదు. మీరు అధికారంలోకి వచ్చాక మా గ్రామ సమస్యల్ని పరిష్కరించండి.

### అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తాం



జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక గ్రామీణాభివృద్ధిని పూర్తిగా గాలికొదిలేశారు. కేంద్ర ఆర్థిక సంఘం నిధులు రూ.9వేలకోట్లను జగన్ ప్రభుత్వం దొంగిలించింది. జల్ జీవన్ మిషన్ పథకం నిధులను కేంద్రం ఇస్తే వాడుకోలేని దివాలాకోరు ప్రభుత్వమిది. టీడీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 25వేల కి.మీ.ల సిసి రోడ్లు వేశాం.అధికారంలోకి వచ్చాక గ్రామసీమల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యతనిచ్చి రోడ్లు, డ్రైనేజీలు, ఇతర మౌలికసదుపాయాలు కల్పిస్తాం. వాటర్ గ్రిడ్ ద్వారా ఇంటింటికీ కుళాయి అందజేసి, 24/7 స్వచ్ఛమైన తాగునీరు అందిస్తాం.

# వంశీ ఓటమే లక్ష్యం



- గన్నవరం ఇంఛార్జ్‌గా యార్లగడ్డ వెంకట్రావు!
- అధికారికంగా ప్రకటించిన యువనేత లోకేష్
- తల్లిలాంటి పార్టీకి వంశీ వెన్నుపోటు పొడిచారు
- పిల్ల సైకోని రాజకీయంగా శాశ్వత సమాధి చేయాలి
- కలసికట్టుగా గన్నవరంలో పసుపుజెండా ఎగురేయాలి
- గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి బాధ్యత నాది
- లోకేష్ సమక్షంలో భారీగా టీడీపీలోకి చేరికలు



గన్నవరం: గన్నవరం ఇంఛార్జ్‌గా యార్లగడ్డ వెంకట్రావును ప్రకటిస్తున్నా, పిల్ల సైకో వంశీని, సన్నబియ్యం సన్నాసిని ఓడించడమే లక్ష్యంగా కార్యకర్తలంతా పనిచేయాలని యువనేత నారా లోకేష్ పిలుపునిచ్చారు. గన్నవరం సమీపంలోని చినఅవుటపల్లి ఎస్.ఎమ్.కన్వెన్షన్ హాలులో బుధవారం పలువురు వైసీపీ నేతలు, వారి అనుచరులతో యువనేత లోకేష్ సమక్షం లో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... టీడీపీ కంచుకోట గన్నవరం. ఎందరో గొప్పవ్యక్తులు ఎమ్మెల్యే లుగా గన్నవరం నుండి ఎన్నికయ్యారు. గతంలో మేము చేసిన తప్పువల్లే గన్నవరం ప్రజలు ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారు. హేమాహేమీలను కాదని పేరు కూడా తెలియని వంశీని ఎమ్మెల్యేను చేశాం. 2019లోనూ భిన్నాభిప్రాయాలున్నా రెండో సారి వంశీని ఎమ్మెల్యేను చేశాం. ఇప్పుడు మాపై తప్పుడు ఆరోపణలు చేసే వంశీ ఆనాడు ఎందుకు బీ.ఫామ్ తీసుకున్నాడు? రాజకీయాల్లో నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి ఉండాలి. దేవుడు అన్నిరకాల పరీక్షలు పెడతారు, వాటిని తట్టుకున్నవారే నిలబడతారు. నాపైన, పార్టీ సీనియర్ నేతలు, కార్యకర్తలపై అక్రమంగా ఈ ప్రభుత్వం వచ్చాక తప్పుడు కేసులు పెట్టింది. గన్నవరం టీడీపీ కార్యకర్తలపై దొంగ కేసుల పెట్టి, పార్టీ కార్యాలయంపైనా ఈ పిల్ల సైకో దాడులు చేయించాడు. పిల్ల సైకోను గెలిపించడానికి కృషి చేసిన టీడీపీ కార్యకర్తలపైనే కేసులు పెట్టి వేధించారు, అతనికి రిటర్న్ గిఫ్ట్ ఇస్తా. 2019 ఎన్నికల్లో టీడీపీ ఓడిన తర్వాత తల్లిలాంటి పార్టీకి వెన్నుపోటు పొడిచిన వంశీని రాజకీయంగా శాశ్వతంగా సమాధి చేయాలి, గన్నవరం గడ్డపై టీడీపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా అందరూ కలసికట్టుగా పనిచేయాలని లోకేష్ పిలుపు ఇచ్చారు.

### అర్జునుడు కుటుంబానికి అండగా ఉంటాం!

పిల్ల సైకో వైసీపీలోకి వెళ్లిన తర్వాత ధైర్యంగా బచ్చుల అర్జునుడు ముందుకు వచ్చారు. అంచలంచెలుగా అర్జునుడు పార్టీలో ఎదిగారు. అమరావతి కోసం అసెంబ్లీలో పోరాదారు. వైసీపీ మంత్రులు ఎమ్మెల్సీలకు డబ్బులిచ్చి లాగాలని చూసినా నేను పుట్టింది టీడీపీలో, చనిపోయేది కూడా టీడీపీలోనే అని అర్జునుడు అన్నారు. కౌన్సిల్‌లో నాపై దాడి చేసేందుకు ఒక మంత్రి ప్రయత్నిస్తే అర్జునుడు ముందుండి పోరాడారు. వైసీపీ వచ్చాక చాలా మంది ఇబ్బంది పడి జైలుకు వెళ్లారు. మీ అందర్నీ కాపాడుకునే బాధ్యత నేను తీసుకుంటా. 2019 నుండి 2024 మధ్య ఎక్కువ ప్రజా సమస్యలపై పోరాడి ఎక్కువ కేసులున్న వారికి నామినేటెడ్ పోస్టుచ్చే బాధ్యత నేను తీసుకుంటా. బచ్చుల అర్జునుడు కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని లోకేష్ భరోసా ఇచ్చారు.

### పిల్ల సైకోను శాశ్వతంగా సాగనంపండి!

పిల్ల సైకో వంశీని శాశ్వతంగా రాజకీయాల నుండి తప్పించాలి. పంచాయతీ రాజ్ మంత్రిగా ఉన్నప్పుడు గన్నవరం నియోజకవర్గానికి పెద్దమొత్తంలో నిధులు అందించాం. నేను క్షమాపణ చెప్పాలని అంటున్నారు... హెచ్సీఎల్, అపోలో టైర్స్ పరిశ్రమలు తెచ్చినందుకు, సీసీ రోడ్లు వేసినందుకు, పట్టిసీమ ద్వారా గోదావరి జలాలను అందించినందుకు క్షమాపణ చెప్పాలా? పట్టిసీమ కట్టిన దేవుడు చంద్రబాబు అని వంశీనే అన్నాడు.. రెండు రోజుల తర్వాత పార్టీ మారాడు. ఒక్కరు పోతే వందలాది మంది నేతలను టీడీపీ తయారు చేస్తుంది. పార్టీ ఆవిర్భావం తర్వాత మంగళగిరిలో టీడీపీ రెండు సార్లే గెలిచింది, కష్టమైన నియోజకవర్గాన్ని నేను ఎంచుకున్నా, కానీ భయపడి పారిపోలేదు. అధికారంలోకి వచ్చాక నిరంతరం నేను మీకు అందుబాటులో ఉంటా.వైసీపీ నుండి టీడీపీలో చేరేవారిని మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నా. వైసీపీ కార్యకర్త చనిపోతే కనీసం పట్టించుకోరు, కానీ టీడీపీ కార్య కర్తకు ఏదన్నా అయితే కంటికిరెప్పలా చూసుకుంటున్నాం.కార్యకర్తల సంక్షేమానికి రూ.100 కోట్లకు పైగా ఖర్చు పెట్టామని లోకేష్ చెప్పారు.

### టీడీపీలో చేరిన వైసీపీ నాయకులు

యువనేత లోకేష్ సమక్షంలో వైసీపీ ముఖ్యనేతలు టీడీపీలో చేరారు. పసుపు కండువాలు కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గన్నవరం మాజీ ఎంపీపీ తుల్లిమిల్లి ఝాన్సీ, వైస్ ఎంపీపీ సుధీర్, గన్నవరం ఎంపీటీసీలు రంగారావు, మద్దినేని వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీసీటీ కోటిరెడ్డి, కో-అపరేటివ్ అధ్యక్షుడు గొండి శివ, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి తగరం కిరణ్, ప్రసాదంపాడు అధ్యక్షుడు గూడవల్లి శ్రీనివాస్, గన్నవరం నియోజకవర్గ ప్రచారకర్త విజయారావు, రామవరప్పాడు మాజీ ఉపాధ్యక్షులు కొల్లా ఆనంద్, గన్నవరం మహిళా అధ్యక్షురాలు బొడుగ ఝాన్సీ, నియోజకవర్గ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ పరసా కిరణ్ కుమార్, కాసరనేని రంగబాబు, కోపరేటివ్ బ్యాంక్ ప్రెసిడెంట్ పద్మప్రియ, రామవరప్పాడు వార్డు మెంబర్లు, కొంగన రవి, బి.సురేష్, అజాద్ సహా 120మంది క్రియాశీలక నేతలు,వారి అనుచరులు టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీలు కొనకళ్ల నారాయణ, కంభంపాటి రామ్మోహన్, మాజీ మంత్రులు దేవినేని ఉమా, నెట్టెం రఘురామ్, కొల్లు రవీంద్ర, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమ, బచ్చుల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.









## భువనేశ్వరమ్మకు కానుకగా ఇస్తాం: యార్లగడ్డ



కలసికట్టుగా పని చేసి గన్నవరంలో వంశీని ఓడిస్తామని టీడీపీ నేత యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరాన్ని భువనేశ్వరమ్మకు కానుకగా ఇస్తాం. నేను పెత్తనం చేయడానికి పార్టీలోకి రాలేదు, గన్నవరంలో టీడీపీ జెండా ఎగరేయడానికి వచ్చా. టీడీపీ బలోపేతానికి శక్తివంచన లేకుండా పని చేస్తానన్నారు. వైసీపీలో నాతో పాటు పలువురు కార్యకర్తలకు తీరని అన్యాయం జరిగింది. నేను అధికారం కోసం టీడీపీలోకి రాలేదు, వంశీని ఓడించడమే మా లక్ష్యం. నేను నిజాయితీగానే పని చేస్తున్నా. వైసీపీ నుండి వచ్చే కార్యకర్తలు, నాయకులు ఏమీ ఆశించి రావడంలేదు. గన్నవరానికి మంచి భవిష్యత్ ఉండాలని, అభివృద్ధి జరగాలని కోరుకుంటున్నారు. నేను ఓడిన తర్వాత 4 నెలలు ఇంచార్జ్‌గా ఉన్నా టీడీపీ కార్యకర్తలపై కేసులు పెట్టి వేధించలేదు. దార్శనికుడు చంద్రబాబు విజన్ వల్లే ఐటీ రంగం అభివృద్ధి చెందింది. గత నాలుగేళ్లుగా గన్నవరంలో భూముల రేట్లు తగ్గిపోయాయి. గన్నవరానికి టీడీపీ ఏం చేసిందో నాకు అవగాహన ఉంది. నాతో పాటు వచ్చిన వైసీపీ నేతలతో టీడీపీ కార్యకర్తలు కలసి పనిచేస్తారు. సమస్య ఉంటే కలసి కూర్చుని మాట్లాడుకుందాం. రాబోయే తరానికి లోకేష్ దిక్సూచిగా ఉంటారు. కుప్పంను ఎలా చూస్తున్నారో గన్నవరంను కూడా చంద్రబాబు, లోకేష్ అలాగే చూడాలని యార్లగడ్డ కోరారు.





## గన్నవరం ఇన్‌చార్జిగా యార్లగడ్డ

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడి ఆదేశాల మేరకు గన్నవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా యార్లగడ్డ వెంకట్రావును నియమించినట్లు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.



# తప్పుడు లెక్కలతో కేంద్రం నుండి ఎక్కువ అప్పులు

- ఆర్థిక పరిస్థితిపై వాస్తవాలు చెప్పాలి
- ఇన్ని అప్పులు చేసినా మూల ధన వ్యయంలో దేశ సగటుకన్నా బాగా తక్కువ
- రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి యనమల లేఖ

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం తప్పుడు గణాంకాల ఆధారంగా కేంద్రం నుండి ఎక్కువ అప్పులకు అనుమతి పొందిందని శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులపై వాస్తవాలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఫైనాన్సియల్ ఇన్డిసిప్లెయిన్ (ఆర్థిక క్రమశిక్షణా రాహిత్యం)పై కాగ్ నివేదిక అంశాలను ప్రస్తావిస్తూ రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్ రావత్ కు బుధవారం యనమల లేఖ రాశారు. గత ప్రభుత్వం కంటే తక్కువ అప్పులు చేశామని, నిబంధనలు పాటించామని ప్రభుత్వం చెపుతున్న అంశాలను ప్రశ్నిస్తూ, ఆధారాలతో సహా యనమల లేఖ రాశారు. కేంద్ర ప్రభుత్వాన్ని మోసం చేస్తూ....కాగ్‌కు తప్పుడు సమాచారం ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం జరిపిన లావాదేవీలను యనమల ప్రశ్నించారు. కాగ్ 2022 ఆడిట్ నివేదికలో ప్రస్తావించిన అంశాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం చేసిన అప్పులు, తప్పులపై వాస్తవాలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర అప్పులు రూ. 10 లక్షల కోట్లకు చేరిన వైనాన్ని వివరించారు. ఈ వివరాలపై ప్రభుత్వ పరంగా పూర్తి వివరాలతో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం 2014-19 పాలనలో రూ.1.39 లక్షల కోట్ల అప్పులు మాత్రమే చేసింది. ఎఫ్ఆర్ బీఎం పరిమితికి లోబడి మాత్రమే నాడు టీడీపీ ప్రభుత్వం అప్పులు చేసింది.



2014-19 మధ్య తెలుగుదేశం హయాంలో చేసిన అప్పుల కన్నా వైసీపీ ప్రభుత్వం రెండున్నర రెట్లు ఎక్కువ అప్పులు చేసింది. 1 లక్ష కోట్లు అసెంబ్లీ అనుమతి లేకుండా అప్పులు చేసినట్లు కాగ్ తన నివేదికలో గణాంకాలతో సహా నిర్ధారించింది. ప్రభుత్వ గ్యారంటీల ద్వారా తీసుకున్న అప్పులు 2022 మార్చి నాటికే 1,18,003 కోట్లు అని కాగ్ తేల్చింది. ఇవి కాక రూ.18 వేల కోట్ల మేరకు విద్యుత్ సంస్థల బకాయిలు, లెక్కలు చూపని సాగునీటి, తాగునీరు రంగాల పెండింగ్ బిల్లులు, పంచాయితీ సంస్థల నుండి తీసుకున్న రూ.20 వేల కోట్లు, ఉద్యోగులకు పెండింగ్ పెట్టిన బకాయిలు కలిపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అప్పు రూ.10 లక్షల కోట్లను దాటింది. మితిమీరిన అప్పుల కారణంగా 2024 సంవత్సరంలో రూ.42 వేల కోట్లు అప్పులుగా చెల్లించాల్సిన పరిస్థితి వచ్చింది. ఇంత అప్పు చేసినా మూలధన వ్యయం దేశంలో సగటున 14 శాతం ఉంటే రాష్ట్రంలో మాత్రం 9 శాతం మాత్రమే ఉంది. ట్రెజరీతో సంబంధం లేకుండా కోట్ల మేరకు బిల్లుల చెల్లింపులు జరుగుతున్నాయని యనమల విమర్శించారు.

## గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా : యనమల దివ్య



తుని (చైతన్యరథం): అనాడు ఎలాంటి మౌలిక సదుపాయాలు లేని మండలంలోని అన్ని గ్రామాలకు రహదారులు త్రాగునీరు వంటి సదుపాయాలు కల్పించిన తన తండ్రి యనమల రామకృష్ణుడిని ఆదరించి అభిమానించిన ప్రజల రుణం తీర్చుకునేందుకే రాజకీయాలకు వచ్చానని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ప్రత్యేక ప్రణాళికలతో పల్లె పల్లెను ప్రగతి పథంలో నడిపిస్తానని యనమల దివ్య అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి యనమల కృష్ణుడితో కలిసి కోటనందూరు మండలం కాకరపల్లి గ్రామంలో పర్యటించారు. ఇంటింటికి వెళ్లిన యనమల దివ్య వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అందరి అభ్యున్నతికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి యనమల కృష్ణుడు మహాశక్తి యాత్రను ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ మహిళా సంక్షేమం కోసం రూపకల్పన చేసిన మహాశక్తి పథకాలను వివరించిన దివ్య సంబంధిత కరపత్రాలను అందజేశారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది వాట్సాప్ నెంబర్‌కి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలు ఒక ఫోటో జత చేసి పంపించగలరు

9618727040

# నవరత్నాల్లో కొత్తదనం మోసం ఒక్కటే !

- పాత పథకాల పేర్లు మార్చి నవమోసాలు చేస్తున్న జగన్
- ఈ 9 సినిమాలు టోటల్ ఫ్లాప్
- సంక్షేమం పేరుతో అప్పులు... అక్రమార్జనకు అడ్డదారులు
- జగన్ మోసకారి సంక్షేమంపై తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ ధ్వజం

అమరావతి (చైతన్యరథం): పేదల సంక్షేమం తనతోనే ప్రారంభమైనట్టు అబద్ధాలాడుతున్న ముఖ్యమంత్రి జగన్ రెడ్డి వాస్తవంలో కొత్తగా చేసిందేమీ లేదని... గతంలో అమలైన పథకాల పేర్లు మార్చి నవరత్నాల పేరుతో నవమోసాలకు పాల్పడుతున్నాడని తెలుగు దేశం అధికారప్రతినిధి నీలాయపాలెం విజయ్ కుమార్ ధ్వజమెత్తారు.

తెదేపా కేంద్ర కార్యాలయంలో బుధవారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... నవరత్నాల్లోని ప్రతిహామీలో జగన్ రెడ్డి మోసాన్ని విజయ్ కుమార్ ఎత్తిచూపారు. గత ప్రభుత్వాలు కట్టించిన భవనాలకు తనపార్టీ రంగులేసుకున్న ట్టే పాత పథకాలకు పేర్లుమార్చి కేవలం ప్రచార ఆర్భాటంతో ముఖ్యమంత్రి పేదల్ని మోసం చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. నవ్యాంధ్రను అప్పులకుప్పగా మార్చి... ఎవరైనా అడిగితే అంతా పేదలకోసమేనంటూ అబద్ధాలు చెబుతూ, తన దోపిడీ పాలనను కప్పిపుచ్చుకోవడానికి జగన్ ప్రయత్నిస్తున్నాడని ఆయన అన్నారు.

**నవరత్నాలు - నవమోసాలు**

ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గొప్పగా చెప్పుకుంటున్న నవరత్నాల్లో కొత్తదనం కేవలం వాటి అమల్లో మోసమేనంటూ పథకాలవారీగా లోపాలను విజయ్ కుమార్ వివరించారు.



**1. రైతుభరోసా :** గత తెలుగుదేశం ప్రభుత్వం 'రైతుభరోసా' అమలుచేసి రైతులకు అండగా ఉందని... అప్పట్లో రైతులకు అందిన సాయం కంటే జగన్ రెడ్డి రైతు భరోసా కింద తక్కువే అందుతుందని ఆయన చెప్పారు. 2014-19 కాలంలో అప్పటి తెదేపా ప్రభుత్వం రైతుల రుణమాఫీ కోసం రూ.15,700కోట్లు ఇవ్వడంతో పాటు, అన్నదాతా సుఖీభవ కింద అదనంగా రూ.5వేల కోట్లు ఇచ్చి మొత్తం రూ.21వేల కోట్లు రైతు సంక్షేమం కోసం ఖర్చుచేసిందని విజయ్ కుమార్ తెలిపారు. జగన్ రెడ్డి ఇప్పటివరకు రైతుల కోసం కేవలం రూ.15వేలకోట్లే వెచ్చించాడన్నారు. మిగిలిన పదవీకాలంలో మరో రూ.5వేల కోట్లు ఖర్చుచేసినా గతంలో చంద్రబాబు వెచ్చించిన దానికంటే తక్కువే అని ఆయన స్పష్టంచేశారు.

**2. జగనన్న విద్యాదీవెన :** గతంలో వైఎస్సార్, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, చంద్రబాబు ప్రభుత్వాలు పేద విద్యార్థుల చదువులకోసం ఫీజు సాయం చేస్తే ఇందులో కొత్తగా జగన్ రెడ్డి చేసిందేముందని విజయ్ కుమార్ ప్రశ్నించారు . గతంలో చంద్రబాబు 16లక్షల మంది విద్యార్థులకు రూ.10,136కోట్లు ( బడ్జెట్లో 1.43 శాతం) వెచ్చించగా, జగన్ రెడ్డి లబ్ధిదారుల్ని భారీగా తగ్గించి 9.86 లక్షల విద్యార్థులకు రూ.9.947 కోట్లు (బడ్జెట్లో 0.82 శాతం) మాత్రమే చెల్లించాడన్నారు. 17 ఏళ్ల క్రితం మొదలైన ఈ పథకాన్ని జగన్ రెడ్డి ఏ విధంగా నవరత్నం అంటారని విజయ్ కుమార్ ఎద్దేవా చేశారు.

**3. ఆరోగ్య శ్రీ :** గతం నుంచి అమలవుతున్న ఈ పథకంలో కొత్తదనం ఏదైనా ఉంటే.. అది జగన్ ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో నెట్ వర్క్ ఆసుపత్రులు పేదలకు మేం వైద్యసేవలు అందించలేమని చేతులెత్తేయడ మేనని ఆయన చెప్పారు.

**4. పెన్షన్ కానుక :** చంద్రబాబు ప్రభుత్వం 2019 మార్చివరకు 54 లక్షల పెన్షన్లు అందించినట్టు జీవోలు ఉన్నాయని... జగన్ ప్రభుత్వ హయాంలో జనాభా పెరిగినా కేవలం 9లక్షల పెన్షన్ దారులే అదనంగా లాభిస్తున్నారని విజయ్ కుమార్ వెల్లడించారు. నెలకు రూ.200 గా ఉన్న పింఛన్ ని చంద్రబాబు రూ.2 వేలకు పెంచారని...ఇచ్చిన హామీకి విరుద్ధంగా జగన్ రెడ్డి నాలుగేళ్లలో కేవలం రూ.750 మాత్రమే పెంచారని.. ఇవి మోసంతో కూడిన నాలుగవ నవరత్నమని ఆయన ఎద్దేవా చేశారు.

**5. వైఎస్సార్ జలకళ :** అధికారాంతంలోకి వచ్చినా ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ఇప్పటివరకు ఒక్క కొత్త సాగునీటి ప్రాజెక్ట్ మొదలు పెట్టలేదని.. భారీగా తెస్తున్న అప్పులు ఎటుపోతున్నాయో దీన్నిబట్టి అర్థమవుతోందని విజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

**6. మద్య నిషేధం :** ఇచ్చిన మాటతప్పి, మడమతిప్పి మద్య నిషేధానికి బదులు విచ్చలవిడిగా మద్యాన్ని పారిస్తూ, ఇప్పటివరకు రూ.లక్ష కోట్లకు పైగా ఆదాయాన్ని గుంజుకొని... నాసిరకం మద్యంతో పేదల జీవితాలతో చెలగాటమాడుతూ.. దీన్ని ఒక నవరత్నంగా చెప్పుకునే స్థాయికి జగన్ రెడ్డి దిగజారాడని విజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యంపై వచ్చే ఆదాయం తాకట్టుపెట్టి రూ.25వేల కోట్ల మేరకు రుణాలు తెచ్చుకొని పబ్బం గడుపుకుంటున్న జగన్ రెడ్డి నవరత్నాలు ఇలాగే ఉంటాయన్నారు.

**7. పేదలకు ఇళ్లు :** వీటికోసం భూసేకరణలో ఆరేడువేల కోట్ల రూపాయలు అక్రమంగా జగన్ బృందం నొక్కేసిందని, ఓటీఎస్ పేరుతో పేదల దగ్గర డబ్బులు గుంజుకుంటున్నారని... ఇచ్చిన హామీకి భిన్నంగా జగన్ రెడ్డి కట్టింది కేవలం ఐదు ఇళ్లేనని కేంద్ర ప్రభుత్వమే చెప్పిందని..ఇది రత్నమెలా అవుతుందని విజయ్ కుమార్ ప్రశ్నించారు.

**8. ఆసరా, చేయూత :** గత తెలుగుదేశం ప్రభుత్వం ప్రతి డ్వాక్రా మహిళకు రూ.20వేలు ఇచ్చిందని, జగన్ రెడ్డి అంతకంటే తక్కువే ఇస్తున్నాడని విజయ్ కుమార్ ఆరోపించారు. రుణ బకాయిలు రూ.27వేల కోట్లు ఉండగా, జగన్ ప్రభుత్వం కేవలం రూ.12వేల కోట్లు మాత్రమే ఇచ్చిందని దీన్నిబట్టి ఎవరు ఎంత చేశారో తెలుస్తోందన్నారు. 45 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలవారీగా పెన్షన్ ఇస్తానని చెప్పి, మాటతప్పి ఏడాదికి రూ.18, 750 మాత్రమే ఇస్తున్నాడని ఇది పూర్తి మోసం కాదా అని టీడీపీ నేత ప్రశ్నించారు.

**9. అమ్మఒడి :** చంద్రబాబు ప్రభుత్వం పేద విద్యార్థులకు ఇచ్చిన పలు స్కాలర్ షిప్ పథకాలను రద్దుచేసి...అమ్మఒడి ఒక నవరత్నమని చెప్తూ ఇది ప్రతి ఇంట్లో పిల్లలందరికీ ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు కేవలం ఇంటికి ఒక్క విద్యార్థికే అని మడమ తిప్పి..ఇది కూడా ఒక నవరత్నంగా చెలామణీ చేయడానికి జగన్ రెడ్డి నానా కష్టాలు పడుతున్నారని విజయ్ కుమార్ అన్నారు. కుడిచేత్తో అమ్మఒడి ఇస్తూ, ఎడంచేత్తో మద్యం రూపంలో పెద్ద మొత్తంలో దోచుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

చంద్రబాబు ప్రభుత్వం అమలుచేసిన పలు సంక్షేమ పథకాలను నిర్దాక్షిణ్యంగా జగన్ రెడ్డి రద్దుచేసి వివిధ వర్గాల పేదలకు హాని చేశారని... ముఖ్యమంత్రి చేసిందల్లా నిరంతరదోపిడీ అని విజయ్ కుమార్ తెలిపారు.

# కాకినాడలో పెద్ద సంఖ్యలో ఓట్ల తొలగింపు యత్నాలు

**ప్రైవేటు కంప్యూటర్ సెంటర్ల నుండి భారీగా ఫామ్ 7 దరఖాస్తులు - రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఎమ్మెల్సీ అశోక్‌బాబు లేఖ**



అమరావతి (చైతన్యరథం): కాకినాడ నగరంలో ఒక పథకం ప్రకారం పెద్ద సంఖ్యలో ఫామ్ 7 దరఖాస్తుల ద్వారా ఓటర్ల తొలగింపునకు కుట్రలు జరుగుతున్నాయని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు లేఖ రాశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు కంప్యూటర్ సెంటర్ల నుండి పెద్ద సంఖ్యలో ఫామ్ 7 దరఖాస్తులు వస్తున్నాయన్నారు. బయటి వ్యక్తులు గంపగుత్తగా ఫామ్ 7 దరఖాస్తులు సమర్పించటం నిబంధనలకు విరుద్ధమన్నారు. సరైన ఆధారాలు లేని అలాంటి దరఖాస్తులను నిబంధనల ప్రకారం ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓ) తిరస్కరించాలన్నారు. సంబంధిత అధికారులు నిబంధనలు పాటించేలా ఆదేశాలు జారీ చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారిని అశోక్‌బాబు కోరారు. ఆ అక్రమాలకు అడ్డుకట్ట వేయకుంటే అర్హులైన ఓటర్లు తమకు రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాకినాడ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వనముడి వెంకటేశ్వరరావు ఈ విషయమై ఇప్పటికే స్థానిక ఈఆర్ఓకు ఫిర్యాదు చేశారన్నారు. ఆ ఫిర్యాదుపై అవసరమైన చర్యలు తీసుకునేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని అశోక్‌బాబు కోరారు.

# ఓటమి భయంతో వైసీపీ కుటిల యత్నాలు: వర్ల

**జగన్ అభిమాని మన్విత్ కృష్ణారెడ్డికి టీడీపీ వేషం వేసి.. ప్రెస్ మీట్ పెట్టిస్తారా? - అట్టడుగువర్గాల్లో టీడీపీపై ద్వేషం కలిగించాలనే కుట్రలు**



**అమరావతి (చైతన్యరథం):** అట్టడుగువర్గాల్లో టీడీపీ పట్ల ద్వేషం కలిగేలా చేయాలనే దుర్బుద్ధితోనే వైసీపీకి చెందిన జగన్ అభిమాని మన్విత్ కృష్ణారెడ్డికి టీడీపీ వేషం వేసి..ప్రెస్ మీట్ పెట్టించారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మండిపడ్డారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వర్ల రామయ్య మాట్లాడుతూ ఓటమి భయంతో జగన్ పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. ఓడిపోతానని తెలియడంతో జగన్ నిరాశ, నిస్పృహలు, ఫ్రస్టేషన్ తో కొట్టుమిట్టాడుతున్నారు. వీలైనన్ని అడ్డదారులు, దొంగదారులు, అరాచకాలు, దుర్మార్గాలు, తప్పుడు, నీచ, నికృష్ట పనులు చేసైనా, అధికారాన్ని నిలబెట్టుకోవాలని వైసీపీ చూస్తోంది. వైసీపీ ఫాలోయర్ రామాల మన్విత్ కృష్ణా రెడ్డికి టీడీపీ వేషం వేయించి, బ్యాక్ గ్రౌండ్ లో చంద్రబాబు ఫొటో, పార్టీ లోగో పెట్టి ప్రెస్ మీట్ లో అంతా టీడీపీకి వ్యతిరేకంగా మాట్లాడించడం సిగ్గుచేటు. పనికిమాలిన పని. దీనిపై గతంలోనే వైసీపీ నాయకులు ఛీటింగ్ చేస్తున్నారని ఆధారాలతో సహా ఏప్రిల్ 17వ తేదీన సీఐడీ ఉన్నతాధికారి సంజయ్ ని కలిసి ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం శూన్యం. అదేరోజు సీఐడీవాళ్లు ఈ మోసగాడు రామాల మన్విత్ కృష్ణ రెడ్డి, ఆ పోస్టు పెట్టించిన సజ్జల భార్గవ్ రెడ్డిలను అరెస్టు చేసివుంటే ఈ రోజు మరలా ఇలా చేసేవాళ్లు కాదు. పేర్ని నాని ఒక మోసగాడు. రంగు వెలసిన నాయకుడు. పేర్ని నానికే టికానా లేదు, లోకేష్ అంతు చూస్తాడా! లోకేష్ ఒకసారి కనుసైగ చేస్తే తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు మచిలీపట్నంలో ఉమ్మేస్తే.. ఆ ఉమ్మిలో బంగాళాఖాతంలో కలిసిపోతాడు పేర్ని నాని. దళిత, అట్టడుగు వర్గాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లేది తెలుగుదేశం పార్టీనే.. గతంలో తీసుకెళ్లింది కూడా తెదేపానే. లోకేష్ పాదయాత్రలో ఒక్కొక్క అడుగు వైఎస్ఆర్ పార్టీని అధ:పాతాళానికి తొక్కుతుంది. జగన్ ఎంత తపన పడ్డా అధికారాన్ని చేజిక్కించుకోలేడన్నది సత్యం. ఎవరికీ అర్థంకాని రీతిలో జగన్ మనస్తత్వం ఉంది. గెలవాలని కోరుకోవడంలో తప్పులేదుగానీ దుర్మార్గపు, తప్పుడు విధానాలతో గెలవాలనుకోవడమే తప్పు. వైసీపీ సోషల్ మీడియా అధ్యక్షుడు సజ్జల భార్గవ్ రెడ్డి అధ్వర్యంలో వెలువడిన మన్విత్ కృష్ణారెడ్డి ఫేక్ వీడియో నీచాతి నీచానికి పరాకాష్ట. జగన్ రెడ్డి చేసిన నీచపు పనిని మీడియా కూడా గ్రహించాలి. టీడీపీ కార్య కర్తలకు సంస్కారమైన భాష నేర్పుతుంది. ప్రకాశం జిల్లాకు చెందిన జగన్ అభిమాని రామాల మన్విత్ కృష్ణారెడ్డి 190 రోజుల పాదయాత్రకే భయపడి, ఓడిపోతారని తెలిసే దొంగ వీడియోలు పెట్టుకుంటున్నాడు. మిగతా 210 రోజులు పాదయాత్ర పూర్తి చేసిన నాటికి రాష్ట్రంలో వైసీపీ ఉండదు, జగన్ పదవీచ్యుతుడౌతాడని వర్ల రామయ్య జోస్యం చెప్పారు.

# గిరిజన హక్కులకై ఉద్యమించాలి

- సమష్టిగా ప్రభుత్వంపై పోరాడాలి: అశోక్‌బాబు
- కోల్పోయిన సంక్షేమం తిరిగి పొందాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి: దొన్ను దొర
- రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్టీ సెల్ కమిటీలు బలోపేతం చేయాలి: ధారు నాయక్





**అమరావతి (చైతన్యరథం):** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజనలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని, గిరిజన సంక్షేమాన్ని పట్టించుకోని జగన్‌రెడ్డిని ఇంటికి పంపించడమే లక్ష్యంగా గిరిజన బిడ్డలు సమష్టి పోరాటం చేయాలని టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు పిలుపునిచ్చారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఎం. ధారు నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి విశిష్ట అతిథిగా మన్యం ఎస్టీ సెల్ అధ్యక్షుడు దొన్ను దొర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్టీ సెల్ బలోపేతం కోసం తీసుకోవాల్సిన అంశాలపై ప్రధానంగా ఈ సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలో ఎస్టీలపై జరుగుతున్న దాడులు, గిరిజనులపై జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను ప్రతిఒక్కరూ ఎండగట్టాలని అశోక్‌బాబు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని, వైసీపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత గిరిజనుల మీద అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ధారు నాయక్ మాట్లాడుతూ... నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో గిరిజనులకు అన్యాయం చేస్తున్న జగన్‌రెడ్డి... గిరిజనులు ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలని కోరుతుంటే గంజాయి సాగుకే యువతను పరిమితం చేయడం దుర్మార్గమన్నారు. మైదాన ప్రాంతాల్లో 41 నియోజకవర్గాల్లో గిరిజనులు అధికంగా ఉన్నారని, తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసి.. రాష్ట్ర వ్యాప్తంగా మైదాన ప్రాంతాల్లోని కమిటీలు పూర్తి చేసి గిరిజన సెల్‌ని పూర్తిస్థాయిలో బలోపేతం చేయాలన్నారు. గిరిజనుల అమాయకత్వాన్ని అసరగా చేసుకుంటున్న వైసీపీ ప్రభుత్వం గిరిజనుల కోసం కేటాయించిన నిధులను దారిమళ్లించి కోట్ల రూపాయాలు దోచుకుంటోందన్నారు. వైసీపీ పాలనలో గిరిజనులు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, గిరిజనులకు గత ప్రభుత్వాలు అందజేసిన 16 సంక్షేమ పథకాలను జగన్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేయడంతో గిరిజనులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు. ఉపముఖ్యమంత్రి పదవిలో రాజన్నదొర ఉన్నప్పటికి అయన కేవలం నియోజకవర్గానికే పరిమితం కావడం బాధాకరమని, గిరిజనులకు కేవలం అలంకారం కోసమే డిప్యూటీ సీఎం పదవి కట్టబెట్టారని దానివలన ఎటువంటి ఉపయోగం లేదన్నారు. ఏజెన్సీ ప్రాంత ఎస్టీ సెల్ అధ్యక్షులు దొన్ను దొర మాట్లాడుతూ.. జీవో నెం.3 కారణంగా గిరిజనులకు తీవ్ర నష్టం కలుగుతోందని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారన్నారు. ఐటీడీఏలో అవినీతి ఏరులై పారుతున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు. వైసీపీ శవరాజకీయాలతో గిరిజనులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. గిరిజనుల సమస్యలు పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి వస్తేనే గిరిజనులకు న్యాయం జరుగుతుందన్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకురావాలని, టీడీపీ అధికారంలోకి వస్తేనే గిరిజనులు కోల్పోయిన హక్కులు సంక్షేమాన్ని పొందగలగుతామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, ఎస్టీ సెల్ నాయకురాలు కళావతి, సోమ్లా నాయక్, ప్రసాద్, ఎస్టీసెల్ పార్లమెంట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రాక్షస పాలన పోవాలి - సైకిల్ పాలన రావాలి

**రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం : ఇంటూరి నాగేశ్వరరావు**




కందుకూరు (చైతన్యరథం): రాష్ట్రంలో అన్ని రంగాలలో సంపూర్ణ అభివృద్ధి జరగాలంటే సైకిల్ పాలన రావాల్సిందేనని కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. భవిష్యత్తు క్లారిటీ కార్యక్రమంలో భాగంగా, ఇంటింటికి ఇంటూరి కార్యక్రమం గుడ్లూరులోని విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో ఎస్టీ కాలనీలో బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ, మినీ మేనిఫెస్టోలోని పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. రచ్చబండ కార్యక్రమంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రంలో నాలుగేళ్లుగా కొనసాగుతున్న సైకో పాలన చివరి దశకు చేరుకుందని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డితో పాటు వైసీపీ నేతలు చేస్తున్న పాపాలే వారి పాలిట శాపాలుగా మారాయని అన్నారు. వైసిపి నేతల దోపిడీ దెబ్బకు సామాన్యులు బ్రతికే పరిస్థితి లేదని, గతంలో వెయ్యి రూపాయలు లోపు దొరికే ట్రాక్టర్ ఇసుక , ప్రస్తుతం ఐదు వేలు పెట్టినా దొరకడం లేదని విమర్శించారు. సామాన్యులు ఇసుక కోసం నానా ఇబ్బందులు పడుతుంటే, వైసీపీ నేతలు మాత్రం ప్రతిరోజు ఇసుకను అమ్ముకుంటూ జేబులు నింపుకుంటున్నారని అన్నారు. నియోజకవర్గంలో ఏ చెరువులో చూసినా వైసిపి గద్దలు గ్రావెల్ ను తరలించుకపోతున్నాయని ధ్వజమెత్తారు. వైసీపీ నేతలు పగలు రాత్రి తేడా లేకుండా మట్టిని తరలించకపోతుంటే, అడ్డుకోవాల్సిన అధికారులు వారికి సహకరించడం దారుణమని అన్నారు. ఎక్కడికక్కడ గ్రామస్తులు అడ్డుకుంటున్నా, వైసీపీ నేతలు బెదిరించి మరీ అక్రమాలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఎమ్మెల్యే కనుసనల్లోనే స్థానిక నేతలు ఇసుక, గ్రావెల్, రేషన్ బియ్యం, అక్రమ మద్యం అమ్మకం లాంటి దందాలకు పాల్పడుతున్నారని నాగేశ్వరరావు ఆరోపించారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారనీ, ఈసారి ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో బుద్ధి చెప్పబోతున్నారని అన్నారు. రాష్ట్ర పరిస్థితి ఇప్పుడు ఎలా ఉందో ప్రజలంతా ఒకసారి ఆలోచించుకుని, పిల్లల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి మద్దతు పలకాలని నాగేశ్వరరావు అభ్యర్థించారు. ఇకనైనా వైసీపీని ఇంటికి పంపించకుంటే దాచుకోవడానికి ఏమీ మిగలదని, ఈసారి ఇళ్లపైకి వచ్చి సర్వం దోచుకుంటారని అన్నారు. చంద్రబాబు నాయుడు గారు ఒక్కరే ఈ రాష్ట్రాన్ని గాడిలో పెట్టగలరని, సంపద సృష్టించడంతోపాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమతూకంతో కొనసాగిస్తారని నాగేశ్వరరావు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కందుకూరులో అత్యధిక మెజారిటీతో గెలుపొందేలా తనను ఆశీర్వదించాలని స్థానికులను కోరారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు నాగేశ్వరరావు దృష్టికి తీసుకువచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వ అధికారంలోకి రాగానే ప్రాధాన్యత క్రమంలో సమస్యలన్నీ పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# ఆంధ్రుల ఆత్మస్థైర్యానికి నిలువుటద్దం టంగుటూరి

**ఆంధ్రకేసరి జయంతి సందర్భంగా టీడీపీ నేతల నివాళి**



**అమరావతి (చైతన్యరథం):** త్యాగనిరతికి మారు పేరుగా, తెలుగువారి ఆత్మస్థైర్యానికి నిలువుటద్దంలా నిలిచిన నాయకుడు ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అని టీడీపీ నేతలు కొనియాడారు. ఆంధ్రకేసరి జయంతి సందర్భంగా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన చిత్రపటానికి పార్టీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ నిస్వార్థమైన రాజకీయవేత్తగా, దేశ స్వాతంత్ర సమరయోధుడిగా, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా పనిచేసిన గొప్ప వ్యక్తి టంగుటూరి ప్రకాశం పంతులు అన్నారు. పేద కుటుంబంలో జన్మించి అనేక కష్టాలు పడి ఉన్నత విద్యను అభ్యసించి స్వాతంత్ర పోరాటంలో బ్రిటీష్ వారికి తన గుండెను చూపించి దమ్ముంటే కాల్చండిరా అని పోరాటం చేసిన యోధుడు, బ్రిటీష్ వారి చేత కూడా ఆంధ్ర కేసరి అని పిలిపించుకున్న మహా నాయకుడు టంగుటూరి అని కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం సమస్తమూ త్యాగం చేసిన దేశభక్తుడు... స్వాతంత్ర్యం అనంతరం పదవిలో ఉన్నా లేకున్నా ప్రజాసంక్షేమమే ఊపిరిగా బతికిన అసలైన ప్రజా నాయకుడు ప్రకాశం పంతులు అన్నారు. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆ రోజుల్లోనే 14 నీటి పారుదల ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రారంభించిన రైతు బాంధవుడు ప్రకాశం పంతులు. తెలుగుదేశం పార్టీలో చంద్రబాబు నాయుడు మొదటి నుంచి కూడా మహనీయులను ఆదర్శంగా తీసుకొని పరిపాలన చేసేవారన్నారు. ఈ రోజు రాష్ట్రంలో ఇవన్నీ కనిపించడం లేదు. మృగ్యం అయిపోయాయి. మహనీయుల త్యాగాలు వృథానే అన్నట్టుగా ఉంది. ఈ రాష్ట్రం తిరిగి టంగుటూరి ప్రకాశం పంతులు కలలుగన్న విధంగా, రాష్ట్రాన్ని సుభిక్షంగా ముందుకు తీసుకు వెళ్ళేలా మళ్లీ చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని ప్రజలు ఆశిస్తున్నారు. మహానుభావుడు టంగుటూరి జయంతి సందర్భంగా ఆయన స్మృతికి నివాళులర్పిస్తున్నామన్నారు. ఆ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి నీలాయపాలెం విజయకుమార్, బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షుడు బుచ్చి రామ్ ప్రసాద్, పార్టీ కార్యదర్శి ఏవి రమణ, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు దారు నాయక్, పార్టీ నాయకులు కృష్ణ హసన్ భాష, పిరయ్య, అఖిల్, దయా రత్నం, సుశీల్ రావ్, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

చైతన్యరథం

# విద్యుత్తు వెలుగులు విరజిమ్మిన ఏపీలో గాఢాంధకారం!

తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో విద్యుత్తు వెలుగులు విరజిమ్మిన ఆంధ్రప్రదేశ్‌లో మళ్ళీ గాడాంధకారం అలుముకొన్నది. దేశ వ్యాప్తంగా విద్యుత్తు పరిస్తితి ఎలా వున్నా ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడ్డ విద్యుత్తు సంక్షోభానికి మాత్రం ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అసమర్ధత, చేతకాని పాలనే కారణం అని చెప్పాలి. ముందు చూపు లేని కారణంగానే మిగులు విద్యుత్తు వున్న రాష్ట్రం మళ్ళీ లోటులోకి వెళ్ళి పోయింది. గత ప్రభుత్వం కంటే గొప్పగా విద్యుత్తు సరఫరా చేస్తానని ప్రగల్భాలు పలికిన జగన్ విద్యుత్తు రంగాన్ని కుప్ప కూల్చారు. తన నాలుగున్నరేళ్ల పరిపాలనలో ఒక్క యూనిట్ విద్యుత్ ఉత్పత్తి చెయ్యలేక పోగా మిగులు వున్న విద్యుత్తును కూడా విధ్వంసం చేసి విద్యుత్తు రంగాన్ని దివాళా తీయించారు.జగన్ అసమర్ధ పాలన ఇంటా, బయటా రోత పుట్టిస్తున్నది. మిగులు విద్యుత్తు వున్న ఆంధ్రప్రదేశ్‌ని మీకు అప్పగిస్తే నాలుగేళ్లలో విద్యుత్తు వ్యవస్థని దివాళా తీయించి ఆంధ్రప్రదేశ్‌ని అందకారం చెసారు. నేడు ప్రజలు చీకట్లో మగ్గడానికి, అన్నీ వర్గాల ప్రజలు అవస్థలు పడటానికీ, ప్రజలపై విద్యుత్తు చార్జీల రూపంలో రూ.57 వేల కోట్లు భారం వెయ్యడానికి మీ చేతకాని పరిపాలనకాదా? విభజన అనంతరం విద్యుత్తు వుండదన్న తెలంగాణాలో విద్యుత్తు వెలుగులు విరజిమ్ముతుంటే, మిగులు విద్యుత్తు వున్న ఆంధ్రప్రదేశ్ నాలుగున్నరేళ్లలో అందకారం కావడానికి మీ మూర్ఖపు పరిపాలన కాదా? జగన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని కరెంటు కష్టాలు చుట్టూ ముట్టాయి. తెలంగాణతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్ లోనే విద్యుత్తు ఉత్పత్తి వనరులు ఎక్కువగా వున్నాయి. అయినా కోతలు విధించడం చేతకాని పాలనకు నిదర్శనం. పోలవరం హైడెల్ విద్యుత్తు ప్రాజెక్టు పూర్తి చేసి వుంటే మరో 960 మెగావాట్లు విద్యుత్తు అందుబాటులోకి వచ్చి వుండేది. ఈ పరిస్తితి దాపురించేది కాదు. కానీ నాలుగున్నరేళ్లుగా దానిని పట్టించుకోలేదు. విద్యుత్తు రంగాన్ని పూర్తిగా గాలికి వదిలేసిన ఫలితమే ఈ కరంటు కష్టాలకు కారణం. రాష్ట్ర విభజన తర్వాత 2015 మార్చి వరకు లోటు విద్యుత్తు వల్ల ప్రజలు కోతలు భరించాల్సి వచ్చింది. తర్వాత ఏనాడు విద్యుత్తు లోటుతో సరఫరా నిలిపి వేసి కోతలు విదించాల్సిన పరిస్తితి రాలేదు.కానీ జగన్ అసమర్ధ నిర్వహణ మూలంగానే మళ్ళీ ప్రజలు విసన కర్రలు,లాంతర్లు సిద్ధం చేసుకోవాల్సిన పరిస్తితి ఏర్పడింది. జగన్ పాలనలో విద్యుత్తు వ్యవస్థ కుప్పకూలి 2014కి ముందున్న పరిస్థితులు పునరావృతం అయ్యాయి.

జగన్ జమానాలో అనధికార కరెంటు కోతలు, భారీ చార్జీల వడ్డింపుతో ప్రజలు అల్లాడిపోతున్నారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో కరెంటు ఎప్పుడు పోతుందో, ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి. వర్షాభావ పరిస్థితులు ఏర్పడి వాతావరణంలో అధిక ఉష్ణోగ్రతలు, ఉక్కపోతతో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరిగింది. గతేడాది ఇదే నెలలో రాష్ట్రవ్యాప్తంగా 165 మిలియన్ యూనిట్ల వినియోగం ఉండగా,ప్రస్తుతం వేసవికాలం తరహాలో 235 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగ డిమాండ్ నెలకొంది. మరోవైపు వర్షాభావ పరిస్థితులు, వనరుల కొరత వంటి కారణాలతో విద్యుత్ ఉత్పత్తి తగ్గింది. ప్రస్తుతం రాష్ట్రంలోని రిజర్వాయర్లన్నీ అడుగంటడంతో జల విద్యుత్ ఉత్పత్తి తగ్గింది. బొగ్గు కొరతతో థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో సామర్థ్యానికి తగిన ఉత్పత్తి జరగడం లేదు. దీంతో ఉన్న విద్యుత్‌ను సర్దుబాటు చేసే ప్రయత్నాల్లో రాత్రి వేళ గ్రామాల్లో కొన్నిఫీడర్‌ల పరిధిలో 5-6 గంటలు పాటు కోతలు విదించడంతో గ్రామాల్లో, పట్టణాల్లో గాఢాంధకారం అలుముకొన్నది. ఇళ్లలోఉక్కపోత, దానికి తోడు దోమల బెడదను తట్టుకోలేక వృద్దులు, గర్భిణీలు, చంటి పిల్లలు, విద్యార్థులు. ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులు అవస్థలు పడుతూ ప్రజలు నిద్రలేకుండా జాగారం చేస్తున్నారు. సహజంగా ఆగస్టు నెలలో వర్షాలు ఎక్కువగా కురవడం, శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు భారీగా వరద రావల్సి ఉంది. కానీ ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు నెలకొనదంతో కృష్ణా ప్రాజెక్టులన్నీ ఒట్టిపోతున్నాయి. దీంతో జల విద్యుత్ నిలిచిపోయింది. వర్షా భావంతో కృష్ణా నదిలో నీటి ప్రవాహం లేక శ్రీశైలంలో జల విద్యుత్తు ఉత్పత్తికి అవకాశం లేదని తెలిసి కూడా, ఎదురు కానున్న ఇబ్బందిని అంచనా వేసి భర్తీ చర్యలు చేపట్టాల్సిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తూ, కరంటు కోతలు విధిస్తుండటంతో వినియోగదారులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. వేళా, పాళా లేకుండా ఒక్కో ప్రాంతంలో ఒక్కోరకంగా ఎమర్జెన్సీ లోడ్ రిలీఫ్ పేరుతో ఎడాపెడా కోతలు విధిస్తుండటంతో ఎప్పుడు కరెంట్ వస్తుందో, పోతుందో తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

## పీక్ అవర్స్‌లో కరెంట్ వాడకం తగ్గించుకోవాలంటూ పరిశ్రమలు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది.

ప్రస్తుతం రాష్ట్రంలోని అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో బొగ్గు నిల్వలు నిండుకోవడంతో రోజు వారీ అరకొర విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియ జరుగుతోంది. ప్రభుత్వం ట్రూ అప్ చార్జీలు, ముడిసరుకు ధరలు, కస్టమర్ చార్జీల పేరిట పెద్దమొత్తాల్లో వసూలు చేస్తూ, వినియోగానికి తగ్గ విద్యుత్ సరఫరా చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల వినియోగదారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోజు మొత్తంలో విద్యుత్తు కొనుగోళ్ళకు సుమారు రూ.30-35 కోట్లు అవసరం. బహిరంగ మార్కెట్‌లో విద్యుత్తు కొనుగోలుకు భారీ మొత్తం ఖర్చుచేయడంతో డిస్కంలకు నిధులు సర్దుబాటు కాక, ప్రభుత్వమూ నిధులు ఇవ్వక పోవడంతో రాష్ట్రంలో చీకట్లు అలుముకొన్నాయి.ఏపీ కన్నా తక్కువ జనాభా కలిగిన తెలంగాణలో విద్యుత్తు డిమాండ్ ఎక్కువగా వుంది. అయినా తెలంగాణలో వ్యవసాయంతో పాటు అన్ని వర్గాలకు నిరంతరాయంగా కరెంట్ సరఫరా చేస్తున్నారు. ఏపిలో మాత్రం నాణ్యమైన విద్యుత్తును నిరంతరం అందించడంలో జగన్ ప్రభుత్వం విఫల మయింది. ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి అంచనాల ప్రకారం 2023-24లో 91,168 మిలియన్ల యూనిట్ల కరెంటు అవసరమని డిస్కంలు అంచనా వేసాయి. దావి ప్రకారం రోజుకు సగటున 249,77 మిలియన్ల యూనిట్లను ప్రజలకు సరఫరా మూడేళ్ళ ముందే డిస్కం లు అంచనా వేసాయి. కానీ ప్రస్తుతం అంత కన్నా తక్కువ డిమాండ్ వున్నా నిరంతరం కరంట్ సరఫరా చెయ్యలేకపోవడం జగన్ ప్రభుత్వ అసమర్ధతకు నిదర్శనం. ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరించి ఉంటే ఈ సమస్య ఉత్పన్నం అయ్యేది కాదు.ప్రభుత్వం ఎన్ని సాకులు చెప్పిన విద్యుత్ సంక్షోభ పాపం నుండి తప్పించుకోలేదు.

దేశవ్యాప్తంగా విద్యుత్తు వినియోగం పెరుగుతున్నా రాష్ట్రంలో మాత్రం గృహాలు, వ్యవసాయానికి అనుమతించిన పరిణామం కన్నా తక్కువ వినియోగం ఉన్నట్లు 2023-24 టారిఫ్ ఈ.ఆర్.సి స్పష్టం చేసింది. దక్షిణాది రాష్ట్రాల లోడ్ డిస్పాచ్ సెంటర్ పరిధిలో ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్నాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణా రాష్ట్రాలున్నాయి. రాష్ట్రాల గ్రిడ్‌లను లోడ్ డిస్పాచ్ సెంటర్ నియంత్రిస్తుంది. దీని పరిధిలోని అన్ని రాష్ట్రాల్లో కలిపి 16.85 ఎంయూల విద్యుత్తులోటు ఉంటే అందులో 6.88 ఎంయూలు మన రాష్ట్రానికి సంభందించిందే. అంటే మొత్తం లోటులో 40.83 శాతం ఏపీలోనే వుంది. రాష్ట్రంలో విద్యుత్తుసరఫరా ఎంతగా దిగజారిందో చెప్పడానికి ఇదే నిదర్శనం. విద్యుత్తు వినియోగం అనూహ్యంగా పెరిగిందని అధికారులు చెప్పడం అవాస్తవం. గత ఏడాది అగష్టు 22 విద్యుత్తు వినియోగం 220.75ఎంయూలు ఉండగా ఈ ఏడాది ఆగష్టు 22న 227.05 ఎంయూలుగా నమోదు అయింది. కేవలం 6.3ఎంయూలు పెరిగితేనే అనూహ్యం, అసాధారణం ఎలా అవుతుంది? ఏటా రాష్ట్రంలో విద్యుత్తు వినియోగం 8శాతం పెరుగుతుందని అంచనా. మరి ఆ లెక్కన 17.6ఎంయూల వినియోగం పెరగాలి. స్వల్ప పెరుగుదలకే కోతలు విధించి ప్రజలను ఇబ్బందులు పెట్టడం సమర్ధనీయం కాదు.రాష్ట్రంలో విద్యుత్తు డిమాండ్ లేకున్నావియోగం పెరగక పోయినా ప్రభుత్వం సరఫరా చెయ్యలేని పరిస్థితికి చేరింది.. ఏపీలో 2020-21లో ఒక్కో ఇంటి సగటు విద్యుత్తు వినియోగం 100.19 యూనిట్లు 2023లో అది 98.90 యూనిట్లకు తగ్గింది. కొన్ని జిల్లాలలో 2020-21లో ఒక్కో ఇంటికి నెలకు సగటున 120.45 యూనిట్లు విద్యుత్తు వినియోగమైంది. 2022-23లో అది 111.12కి తగ్గింది. దీనిని బట్టి విద్యుత్తు డిమాండ్, వినియోగం పెరుతున్నట్లా? తగ్గుతున్నట్లా? అధికారులు చెప్పాలి.

విద్యుత్తు పంపిణీ వ్యవస్థలను అప్పుల్లో ముంచారు. రాష్ట్రంలోని విద్యుత్తు సంస్థలు వేల కోట్ల అప్పుల్లో మునిగి పోయ్యాయి.ప్రతి పక్షంలో వుండగా గత ప్రభుత్వం యూనిట్ రూ.6.50 పెట్టి కొనుగులు చేస్తున్నారని గగ్గోలు పెట్టిన జగన్ నేడు తాను అధికారంలోకి వచ్చి యూనిట్ ఏకంగా రూ.20లకు కొనుగోలు చేస్తున్నారు.దీనికి ఏం సమాదానం చెబుతారు? 2019 ఎన్నికల్లో కరెంట్ చార్జీలు పెంచేది లేదని,వున్న చార్జీలనే తగ్గిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక రక,రకాల పేర్లతో 8 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై రూ.57 వేల కోట్లకు పైగా భారం వేశారు. రాష్ట్రంలో గృహాల విద్యుత్తు వినియోగం నెలకు 126 యూనిట్లు దాటితే రూ.6 రూపాయల చొప్పున డిస్కంలు వసూలు చేస్తున్నాయి. ఏపీ కన్నా పేద రాష్ట్రమైన ఒడిశాలో 200 యూనిట్లు వరకు రూ.4,80, ఆ తర్వాత 400 యూనిట్ల వరకు రూ.5,80 మాత్రమే వసూలు చేస్తున్నారు. అదే ఆంధ్రప్రదేశ్‌లో నెలకు 226 యూనిట్లు దాటితే యూనిట్ రూ.8,75 చొప్పున వసులు చేస్తున్నారు. 2020 ఫిబ్రవరిలో 500 యినిట్లు దాటిన వారిపై 90 పైసలు పెంపుతో రూ.1,300 కోట్లు, 2020 మీ నెలలో కరోనా స్లాబులు మార్పుతో రూ.1,500 కోట్లు, 2021 ఏప్రియల్‌లో కిలో వాట్‌కి రూ.10 పెంచడంతో రూ.3,542 కోట్లు, 2014-19 ట్రూ అఫ్ చార్జీల పేరుతొ రూ.3,669 కోట్లు, 2022 ఏప్రియల్ స్లాబులు కుదింపు పేరుతొ రూ.3,900 కోట్లు,ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ పేరుతొ రూ.700 కోట్లు,2021-22 విద్యుత్తు కొనుగోళ్లు సర్దుబాటు పేరుతొ రూ.3,032 కోట్లు, 2023 మే నుంచి ఫ్యూయల్ అండ్ పర్చేజ్ కాస్ట్ అడ్జెస్ట్ మెంట్ రూ.400 కోట్లు- మొత్తం పెంచిన విద్యుత్తు చార్జీలు రూ.18,093 కోట్లు కాగా పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా తెచ్చిన అప్పులు రూ.36,261కోట్లు, హిందుజాకు చెల్లించేందుకు తెచ్చిన అప్పు రూ.2,834 కోట్లు ,మొత్తం ప్రజలపై రూ.57,188 కోట్లు భారం మోపింది జగన్ రెడ్డి ప్రభుత్వం. ఎన్నడూ వినని పేర్లతో విద్యుత్తు చార్జీలను భారీగా పెంచి ప్రజల భారం మోపింది జగన్ రెడ్డి ప్రభుత్వం.

విద్యుత్ రంగంలోతెలుగుదేశం ప్రభుత్వం 2014-2019 మధ్య తీసుకొచ్చిన ఎన్నోవిప్లవాత్మక మార్పులు చీకట్లను పారతోలి రాష్ట్రంలో వెలుగులు నింపడానికి దోహద పడ్డాయి. రాష్ట్ర విభజన అనంతరం రాష్ట్రంలో రోజుకు 22 మిలియన్ యూనిట్ల విద్యుత్ లోటు ఉండేది. ఆ దుస్థితి నుండి ఆరు నెలల్లో ఇంటింటికి కోతలు లేని కరెంట్ ఇవ్వడంతో సహా మిగులు విద్యుత్ సాధించింది. దక్షిణ భారతదేశంలో నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ నిలిచింది.24 గంటలు నాణ్యమైన విద్యుత్ అందిస్తూ రికార్డు నెలకొల్పింది. విద్యుత్ రంగంలో చంద్రబాబు ప్రభుత్వం సాధించిన అద్వితీయమైన విజయాలు దేశవిదేశాల్లో గుర్తింపు పొందాయి. విద్యుత్ ఉత్పత్తి, సరఫరా, పంపిణీ, పొదుపు, సంవరక్షణ విధానాల్లో రాష్ట్రం అనేక అవార్డులు సొంతం చేసుకొన్నది. ప్రపంచ బ్యాంకు ఎనర్జీ ఎఫిషియన్సీ 2016 నవంబర్ నివేదిక ప్రకారం విద్యుత్‌ని ఆదా చెయ్యడంలో, సమర్థవంతంగా వినియోగించడంలో రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో నిలిచింది. రాష్ట్రంలో అంతకు ముందు అయిదు లక్షల ఇళ్లకు విద్యుత్ కనెక్షన్ లేదు. రాష్ట్రంలో అన్ని గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించడం ఓ రికార్డు కాగా వందశాతం విద్యుదీకరణ పూర్తైయిన రాష్ట్రాల్లో ఏపి మూడవదిగా నిలిచింది. 1000 మెగా వాట్ల తో ప్రపంచంలోనే అతి పెద్దది అయిన సోలార్ పార్క్ కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేశారు. 2014 నుండి విద్యుత్ రంగంలో రూ.36,604 కోట్లు పెట్టుబడి పెట్టి 13 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగింది. 2014 విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం 9,080 మెగావాట్ల ఉండగా దానిని 19,080 మెగా వాట్లకు పెంచడం జరిగింది. జగన్ ప్రభుత్వం ఈ నాలుగున్నరేళ్లలో అదనంగా ఒక్క మెగా వాట్ కూడా ఉత్పత్తి చెయ్యలేదు. విద్యుత్ సంస్కరణలకు,ఉత్పత్తి,వినియోగ రంగాలకి చిరపరిచితమైన పేరు చంద్రబాబే. ఆ మధ్య పారీస్‌లో జరిగిన గ్లోబల్ క్లైమేట్ చేంజ్ సమ్మిట్ లో విద్యుత్ ఆదా కోసం చంద్రబాబు చేపట్టిన చర్యలను ఏనర్జీ ఎఫిషియన్సీ మీద విధాన నిర్ణయక బ్యూరో-ఎనర్జీ ఎఫిషి యన్సీ బ్యూరో డైరెక్టర్ జనరల్ డా.అజయ్ మాథుర్ చంద్రబాబును ప్రత్యేకంగా అభినందించారు. ఏది ఏమైనా రాష్ట్రంలో ఏర్పడ్డ సంక్షోభానికి వైసిపి ప్రభుత్వ స్వయంకృతమే కారణం. ప్రభుత్వం ముందు చూపుతో వ్యవహరించి ఉంటే రాష్ట్రం అంధకారం అయ్యేది కాదు.

# తాడిపత్రిలో జేసి ప్రభాకర్ రెడ్డి భిక్షాటన

**- ప్రభుత్వం వద్ద నిధులు లేకపోవడంతోనేనని వెల్లడి -**



తాడిపత్రి (చైతన్యరథం): అనంతపురం జిల్లా తాడిపత్రిలో భూగర్బ డ్రైనేజీ వ్యవస్థ మరమ్మ తుల కోసం మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి భిక్షాటన చేశారు. పట్టణంలోని వీధుల్లో, ఇంటింటికి తిరుగుతూ... డ్రైనేజీ వ్యవస్థను బాగు చేయడానికి వైసీపీ ప్రభుత్వం దగ్గర నిధులు లేవని అందుకే ప్రజలు నుంచి సేకరిస్తున్నట్లు తెలిపారు. ప్రజల నుంచి సేకరించిన సొమ్ముతోనే భూగర్భ డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేసుకోవాలంటూ జేసీ ప్రభాకర్ రెడ్డి భిక్షాటన చేపట్టారు. తాడిపత్రి ప్రాంత అభివృద్ధి గురించి వైసీపీ ఎమ్మెల్యే పెద్దారెడ్డికి పట్టడం లేదనన్నారు. కేవలం పెద్దారెడ్డి అధికార దాహంతో పట్టణాన్ని నాశనం చేస్తున్నారని జేసీ ప్రభాకర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. డ్రైనేజీ పాడైపోయినా మరమ్మతు చేయటం కోసం వైసీపీ ప్రభుత్వం దగ్గర నిధులు లేవన్నారు. అందుకే మున్సిపల్ చైర్మన్ గా తన బాధ్యతను నిర్వర్తించటం కోసం ప్రజల దగ్గరకు వచ్చి భిక్షాటన చేసస్తున్నాని జేసీ ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

# చంపడం, విధ్వంసం జగన్ రెడ్డి స్వభావంలోనే ఉన్నాయి

**- పోలవరం ప్రాజెక్టు, అమరావతిని జగన్ చంపేశాడు**

**- మండిపడ్డ టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు**



పాలకొల్లు (చైతన్యరథం): పోలవరం ప్రాజెక్టుకు శనిగ్రహంలా సీఎం జగన్ మారారని టీడీపీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. బుధవారం ఏలూరులో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని కరువు రహిత రాష్ట్రంగా మార్చే ప్రాజెక్ట్ పోలవరం అని ఈ ప్రాజెక్టుని వైసీపీ ప్రభుత్వం అధ్వానంగా మారుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనాడు చంద్రబాబు 2020లో కల్లా పోలవరం ప్రాజెక్టును పూర్తి చెయాలనే లక్ష్యంతో పనిచేసి 72%పూర్తి చేశారన్నారు. జగన్ ప్రభుత్వంలో కనీసం నాలుగు శాతం కూడా పనులు ముందుకు సాగలేదని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి స్వభావంలోనే చంపడం, విధ్వంసం అనేవి ఉన్నాయని, అధికారంలోకి వచ్చాక ప్రజావేదిక, పోలవరాన్ని, వ్యవసాయాన్ని, అమరావతి రాజధానిని, ఉద్యోగస్తులను, రైతులను, మహిళల హక్కులను విధ్వంసాలు సృష్టించి చంపేశారని నిమ్మల రామానాయుడు ధ్వజమెత్తారు.

## వినుకొండ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడికి హైకోర్టు షాక్

**ఆక్రమించిన 175ఎకరాలు స్వాధీనం చేసుకోవాలని ఆదేశం**

**నైతిక విలువలుంటే రాజీనామా చెయ్: జివి ఆంజనేయులు**



**అమరావతి (చైతన్య రథం):** వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం షాకిచ్చింది. బ్రహ్మనాయుడు ఆక్రమించిన 175 ఎకరాలు ప్రభుత్వ భూమిపై విచార ణ జరిపి స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వ అధికారులను ఆదేశించింది. వినుకొండ మండలం బ్రాహ్మణపల్లి రెవిన్యూ జాలాలపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న అటవీ, ప్రభుత్వ అసైన్డ్, కుంట, చెరువు, చాకిరిదారుల మాన్యాలను 2017 సంవత్సరంలో ముల్పూరి ఆగ్రోటెక్ అనే సంస్థ నుండి బ్రహ్మనాయుడు 370 ఎకరాలకు పైగా భూమిని ఎకరా 4.20 లక్షలకు కొనుగోలు చేశాడు. వాటిలో 170 ఎకరాలకు పైగా ప్రభుత్వ భూములు ఉన్నాయి. ఎమ్మెల్యేగా అధికారం రాగానే పేదల ఇళ్ల స్థలాల పేరిట జగనన్న కాలనీకి అందులో 120 ఎకరాల భూమిని ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు ఎకరం 18లక్షలు చొప్పున విక్రయించారు.

రెవెన్యూ అధికారులతో కుమ్మక్కైన ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు ప్రభుత్వానికి పట్టా భూముల సర్వే నెంబర్లు చూపి కాలనీ ఏర్పాటులో సగానికి పైగా ప్రభుత్వ భూములను అప్పగించి మోసం చేశాడు. ప్రభుత్వానికి సంబంధించిన 175 ఎకరాల భూమినీ ఆక్రమించారంటూ బ్రాహ్మణపల్లికి చెందిన కీర్తి పాటి వెంకటేశ్వర్లు హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ వ్యాజ్యాన్ని బుధవారం నాడు విచారించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఠాకూర్, జస్టిస్ శేషసాయిల ధర్మాసనం ఈ ఆక్రమణలపై విచారణ చేపట్టి తక్షణమే ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాల్సిం దిగా రెవెన్యూ అధికారులను ఆదేశించింది. పిటిషనర్ తరపున వాదనలు వినిపించిన ప్రముఖ న్యాయవాది జడ శ్రావణ్ కుమార్ వాదనలు విన్పించారు. ప్రభుత్వానికి సంబంధించిన 175 ఎకరాల కోట్లాది రూపాయలు విలువ చేసే భూమిని వినుకొండకు చెందిన ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు కంపెనీ శ్రీవాస్తవ ఫ్యుచ్యూర్స్ ప్రైవేట్ లిమిటెడ్, మాల్పూరి అగ్రో టెక్ కంపెనీలు ఆక్రమించాయని వాదనలు విన్పించారు. పిటీషనర్ వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం ప్రభుత్వ భూముల ఆక్రమణపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి, ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాల్సిందిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో పాటు జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీచేసింది. ఈ ప్రక్రియ మొత్తం గతంలో ఇచ్చిన జడ్జిమెంట్ కనుగుణంగా మూడు నెలల్లో జరగాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

**నైతిక విలువలుంటే రాజీనామా చెయ్: జివి**

బ్రాహ్మణపల్లి భూములపై హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే జివి ఆంజనేయులు మీడియాతో మాట్లాడుతూ... ఎమ్మెల్యే బొల్లాకు ఏమాత్రం నైతిక విలువలున్నా తక్షణమే తమ పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల తమ నేత నారా లోకేష్ యువగళం పాదయాత్ర సందర్భంగా బొల్లా ఆక్రమాలను ఆధారాలతో సహా బయటపెడితే వ్యక్తిగత దూషణలతో బ్రహ్మనాయుడు ఎదురుదాడికి దిగారన్నారు. లోకేష్ చేసిన అన్ని ఆరోపణలకు అధారా లున్నాయని, అన్నీ ఒక్కొక్కటికీగా బయటకు వస్తాయ న్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే భూకబ్జాలపై అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరవాలని, లేకపోతే వారు సైతం ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని జివి అంజనేయులు స్పష్టం చేశారు.

## ఓడిపోతానన్న భయంతో శాడిస్ట్‌లా ప్రవర్తిస్తున్న అనిల్ కుమార్

**- టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి**

నెల్లూరు (చైతన్యరథం) : భారీ మెజారిటీతో ఓడిపోతానన్న భయంతో నెల్లూరు నగర శాసనసభ్యులు అనిల్ కుమార్ యాదవ్ శాడిస్ట్ సైకోలా ప్రవర్తిస్తున్నాడని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.నెల్లూరు నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ.. గతంలో దొంగ ఓట్లతో గెలిచిన నగర శాసనసభ్యులు అనిల్ కుమార్ యాదవ్ దొంగ ఓట్లు తొలగిస్తున్న టీడీపీ నాయకుల వ్యాపారాలను దెబ్బతీస్తున్నారని అన్నారు. ఓటర్ వెరిఫికేషన్ నిర్వహిస్తున్న టిడిపి నాయకులను, మహిళా నాయకుల భర్తలను అక్రమంగా అరెస్టు చేస్తున్నారని మండిపడ్డారు.

బట్టేలంక, శంకరగుప్తం ఉప్పుటేరు

## బ్రిడ్జిల వద్ద మాజీమంత్రి గొల్లపల్లి సెల్ఫీ ఛాలెంజ్

- లక్కవరం నుండి బట్టేలంక వరకు టెండర్లు పూర్తి చేయలేని వైసీపీ ప్రభుత్వం
- అభివృద్ధి అంటే ఏంటో తెలియని ప్రభుత్వం



మల్కిపురం (చైతన్యరథం) : బట్టేలంక, శంకరగుప్తం ఉప్పుటేరు బ్రిడ్జి తో మాజీమంత్రి గొల్లపల్లి సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ సమయంలో శిథిలావస్థకు చేరిన బట్టేలంక, శంకరగుప్తం ఉప్పుటేరు పై బ్రిడ్జిను పున:నిర్మించటానికి 4 కోట్ల యాభై లక్షల రూపాయలతో శాంక్షన్ చేయించి టెండర్లు కూడా పూర్తి చేస్తే ఈ వైస్సార్సీపీ ప్రభుత్వం వచ్చాక అయిదు గ్రామాలకు ఉపయోగపడే ఈ బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టకుండా ఈ వైస్సార్సీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ఇందులో భాగంగా లక్కవరం నుండి బట్టేలంక వరకు టెండర్లు పూర్తి చేసిన రోడ్డు ను పూర్తి చేసారని, ఉప్పుటేరు నుండి శంకరగుప్తం వరకు శాంక్షన్ చేసి టెండర్లు పిలిచిన సుమారు డబ్బై లక్షల రూపాయల రోడ్డు ను కూడా వెయ్యకుండా నాశనం చేశారన్నారు. అభివృద్ధి అంటే ఏంటో తెలియని ప్రభుత్వం ఈ వైస్సార్సీపీ ప్రభుత్వం అని గొల్లపల్లి అన్నారు. ఈ బ్రిడ్జి పూర్తిగా కృంగిలోయిందని, ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందో తెలియని పరిస్థితులు ఉందని, ఈ ప్రభుత్వానికి చేతనైతే ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి చూపించాలని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు ఛాలెంజ్ విసిరారు.ఈ కార్యక్రమంలో ముదునూరి శ్రీనివాసరాజు, చెల్లుబోయిన వర్సింహమూర్తి, బోనం ఏసు, పెనుమత్స త్రిమూర్తులు రాజు, బోనం చిన్న, మంగెన భూదేవి, కాండ్రేగుల భవానీ లావణ్య, బందెల పద్మ, మటపర్తి లక్ష్మి, పరసా సుజాత, కేతా వెంకటలక్ష్మి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక దోపిడీని అరికట్టాలి

**- రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు**



కొత్తపేట (చైతన్యరథం) : ఇసుక దోపిడీ అరికట్టాలని కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్,రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు అన్నారు.తెలుగుదేశం పార్టీ అధ్వర్యంలో కొత్తపేట బోడిపాలెం వంతెన వద్ద నిల్వ చేసిన ఇసుక స్టాక్ వద్ద సత్యానందరావు సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నుండి ఎమ్మెల్యే స్థాయి వరకూ అవినీతితో ఇసకాసురులుగా మారారని అన్నారు.ఇటీవల నారా చంద్రబాబునాయుడు కొత్తపేట పర్యటనలో ఇసుక మీద జగన్ ప్రభుత్వాన్ని శ్వేతపత్రం విదుదల చేయాలని కోరినా ఇప్పటివరకూ స్పందించ లేదని అన్నారు.

కొత్తపేట నియోజకవర్గం జే పీ సంస్థకు అనుమతులకు కాలం చెల్లినా ఇంకా కూడా త్రవ్వకాలు జరిపారని ఆరోపించారు. ఆ సంస్థకు అనుమతులు పొడిగిస్తే వాటిని బయట పెట్టాలని డిమాండ్ చేశారు. నేషనల్ ట్రిబ్యునల్ ఇసుక త్రవ్వకాలు అపేయ్యాలని ఆదేశాలు ఇచ్చిందని గుర్తు చేశారు. దానిపై సుప్రీంకోర్టుకు వెళ్ళినా కోర్టు స్టే ఇవ్వలేదని తెలిపారు. అవినీతి జరుగుతుందని,నిబంధనలకు విరుద్ధంగా పనులు జరుగుతున్నాయని గ్రీన్ ట్రిబ్యునల్, కోర్టు దృష్టిలో వున్నాయని అన్నారు. గత మా ప్రభుత్వం మాదిరిగా ప్రజలకు ఇసుక ఉచితంగా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, పేదలకు అందుబాటులో వుంచాలాలి, దోపీడీని అరికట్టాలని జగన్ ప్రభుత్వాన్ని సత్యానందరావు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర ఉద్యమాన్ని తలపిస్తోంది

- ఏలూరు జిల్లాలో యువగళం రూట్‌మ్యాప్‌ను పరిశీలించిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేట (చైతన్యరథం):** వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ.. ప్రజలను చైతన్యం చేసే దిశగా యువగళం పేరుతో నారా లోకేశ్ చేస్తున్న పాదయాత్ర ఉద్యమాన్ని తలపిస్తోందని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. ఈ నెల 24 నుంచి ఏలూరు జిల్లాలో జరగనున్న యువగళం పాదయాత్ర రూట్‌మ్యాప్‌ను జిల్లా టీడీపీ నేతలతో కలిసి జోన్-2 ఇన్‌ఛార్జి ప్రత్తిపాటి పరిశీలించారు. పాదయాత్ర ఏర్పాట్లపై ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు, మాజీ ఎంపీ మాగంటి బాబు, నూజివీడు టీడీపీ ఇన్‌ఛార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావుతో చర్చించి ప్రత్తిపాటి పలు సూచనలు చేశారు.

అంతకముందు గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలంలో నేడు లోకేశ్ పాదయాత్ర సాగనున్న వీరవల్లి, రంగన్నగూడెం, సింగన్నగూడెం, మల్లవల్లిలో ఏర్పాట్లను ప్రత్తిపాటి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ... ఈ నెల 24న సాయంత్రం 5 గంటలకు ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం అగిరిపల్లి మండలం మీర్జాపురంలోకి లోకేశ్ పాదయాత్ర ప్రవేశించనుందని తెలిపారు. నూజివీడు నియోజకవర్గంలో మూడ్రోజులపాటు జరగనున్న పాదయాత్రలో యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. గన్నవరం బహిరంగ సభలో లోకేశ్ ప్రసంగానికి ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని ప్రత్తిపాటి పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని నమ్మి మోసపోయిన బాధితులు లోకేశ్ వద్దకు వచ్చి తమ సమస్యలు ఏకరవు పెట్టుకుంటున్నారని తెలిపారు.



## రాజులచెరువు అభివృద్ధి అంతేనా..

- సెల్ఫీ ఛాలెంజ్ చేశిన మాజీ ఎమ్మెల్యే ఇంచార్జ్ బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట (చైతన్యరథం) :** పట్టణంలో నడిబొడ్డున ఉన్న రాజుల చెరువు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా గత ప్రభుత్వం ప్రణాళికలు చేశి నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించినప్పటికి ప్రభుత్వం మరి నాలుగున్నర సంవత్సరాలు పూర్తి చేసుకున్నప్పటికీ చెరువు అభివృద్ధి చేయకపోవడం పూర్తిగా ప్రభుత్వం మరియు ప్రజా ప్రతినిధుల వైఫల్యమని బగ్గు రమణమూర్తి తీవ్రంగా ఖండించారు. రమణ మూర్తి మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి నవంబర్ 23న నరసన్నపేట విచ్చేసి రాజుల చెరువు అభివృద్ధికి 10 కోట్లు ప్రకటించి హామీ ఇచ్చి 11 నెలలు పూర్తి ఐనప్పటికి నేటికీ అతిగతి లేదని ఆయన అన్నారు. గత తెలుగుదేశం పార్టీ హయాంలో తాను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు పట్టణ ప్రజల ఇబ్బందులను మంచినీటి సమస్య, మరియు వాకింగ్ ట్రాక్ దృష్టిలో పెట్టుకొని చెరువు అభివృద్ధి చేయాలనే దృక్పథంతో పర్యాటక శాఖ నుండి ( టూరిజం ప్యాకేజీ) రూపేణా సుమారు కోటికి పైగా నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించినప్పటికీ వర్షాభావ ప్రభావం వలన పనులు ఆలస్యం జరిగినప్పటికీ సుమారు 60%పనులు పూర్తి చేసుకోవడం జరిగిందని ఇంతలోనే ఎన్నికలు రావడం ప్రభుత్వం మరి వెంటనే రాజకీయ నెపంతో పనులు నిలిపివేసి రాజుల చెరువును ప్రభుత్వ పెద్దలు మరియు నాయకులు ఆక్రమణలు చేస్తున్నారని ఆయన వాపోయారు. మళ్ళీ 2024లో టీడీపీ అధికారం వచ్చిన వెంటనే నరసన్నపేట పట్టణం లో గల రాజుల చెరువు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ మరియు రోడ్డులు, ఆధునిక పార్క్ పూర్తి చేశి చూపిస్తాం అని సెల్ఫ్ ఛాలెంజ్ చేస్తూ మీడియా ముఖంగా మాట్లాడటం జరిగింది. ఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్ర శేఖర్, మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, ఊర్న వెంకటేశ్వర్ రావు, జామి వెంకటరావ్, కోరాడ రాంచంద్రరావు, కింజరాపు రామారావు ,పీసా కృష్ణ, వార్డు నెంబర్లు, బోయిన సతీష్, గోలి వి రామారావు , బత్కాల గోపి, సరిపిల్లి మధు, కూన రమేష్,సతివాడ నందీష్, రామలక్ష్మి, బంగారం, బోయిన నరసింహమూర్తి పాల్గొన్నారు.

## వైసీపీకి ప్రజలు స్వస్తి పలకడం ఖాయం

**- పులిమి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు**



గూడూరు (చైతన్యరథం): రాబోయే ఎలక్షన్లలో ప్రజలందరూ మీ ప్రభుత్వానికి స్వస్తి చెప్పడం ఖాయమని పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు అన్నారు. నియోజకవర్గం నందు జరిగిన వార్డు ఎన్నికల గురించి ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతూ.. మా అభివృద్ధిని చూసి ఇక్కడ జరిగిన వార్డు ఎన్నికలలో టీడీపీ వాళ్ళే గెలిచారని పులిమి శ్రీనివాసరావు అన్నారు. నియోజకవర్గంలో మొత్తం 6 వార్డులలో ఎన్నికలు జరగాలి. అందులో ముందుగానే తిమ్మసముద్రం,ఉత్తమ నెల్లూరు ఏకగ్రీవంగా టీడీపీ గెలుచుకుంది. ఎన్నికలు జరిగిన కేశవరం పంచాయతి నందు 10 ఓట్లతోను, కొండాపురం పంచాయతీ నందు 5 ఓట్లతో మాత్రమే ఓడిపోయాము.

**మీ అభివృద్ధి చూసుంటే అక్కడ అన్ని ఓట్లు మీకే పడుండాలి కదా?**

నియోజకవర్గంలో గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా ఉండి,ఇక్కడ మా సునీల్ కుమార్ చేసిన అభివృద్ధి తప్ప నియోజకవర్గంలో ఎక్కడైనా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత జరిగిన అభివృద్ధి ఏమైనా ఉందా అని అన్నారు. పార్లమెంట్ అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య మాట్లాడుతూ...పుంగనూరు నందు మా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన లో వైసీపీ మూకలు చేసిన అల్లర్లకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరసనలో, వెంకటగిరి మాజీ శాసన సభ్యుల పై పెట్టిన అక్రమ కేసులకు నిరసనగా తిరుపతి జిల్లా అధ్యక్షులు నరసింహ యాదవ్, ప్రముఖ పారిశ్రామిక వేత్త కొండేపాటి గంగాప్రసాద్ అధ్వర్యంలో నాయుడుపేట నందు జరిగిన ప్రెస్ మీట్ లో పాల్గొన్న మా మాజీ శాసన సభ్యులు పాశిం సునీల్ కుమార్‌పై, సూళ్ళూరు పేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య అక్కడ పెట్టె ధైర్యం లేక ఇక్కడ ప్రెస్ మీట్ లు పెట్టడం ఏంటని అడగటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.

మీ ప్రభుత్వం చేస్తున్న అక్రమాల గురించి రాష్ట్రంలో ఎక్కడైనా ప్రెస్ మీట్ లు పెట్టి ప్రశ్నించే హక్కు తెలుగుదేశం పార్టీ కి ఉందని అన్నారు. కావున రాబోయే ఎలక్షన్లలో ప్రజలందరూ మీ ప్రభుత్వానికి స్వస్తి చెప్పడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు పచ్చవ నరసింహనాయుడు, మాజీ కౌన్సిలర్ వాటంబెటి శివ కుమార్,పార్లమెంట్ సభ్యులు పిల్లెల శ్రీనివాసులు, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎసుపాక పెంచలయ్య ,పట్టణ కమిటీ కోశాధికారి తక్కిలపాటి చంద్ర మౌళి, కార్యదర్శి పెప్పెల్ల అమరయ్య నాయుడు, పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్‌కె అలీ హుస్సేన్,పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు రావుల శివప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు.

## నిడదవోలులో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం



నిడదవోలు (చైతన్యరథం) : నియోజకవర్గం 24 వవార్డులో మినీ మేనిఫెస్టో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'లో భాగంగా మహిళల కోసం టీడీపీ హామీ ఇచ్చిన ' మహాశక్తి పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బూరుగుపల్లి శేషారావు అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిడదవోలు నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు నల్లూరి పుష్పవతి నిడదవోలు పట్టణ మహిళ అధ్యక్షురాలు కొండ నిర్మల ,మహాలక్ష్మి, ఫాతిమా, సూర్యకాంతం, దేవుళ్ళ శైలజ, ఏకలక్ష్మి, ముంతాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ, 27 వార్డు కౌన్సిలర్ కారంకి నాగేశ్వరరావు బైపే రాజేశ్వరరావు , కేదర శెట్టి వెంకటేశ్వరరావు, ఎండి షాజహాన్, అబ్దుల్ అజీజ్ బాషా, పార్టీ నాయకులు, కార్యకర్తలు , మహిళలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రకాశం పంతులు పట్టుదల భావితరాలకు ఆదర్శనీయం

**- మన్నవ మోహనకృష్ణ ఆధ్వర్యంలో ఆంధ్ర కేసరి జయంతి వేడుకలు**



గుంటూరు (చైతన్యరథం): దేశంలో నేతలు ఎంతో మంది ఉన్నప్పటికీ ప్రజల అభిమానాన్ని చూరగొని ప్రజా హృదయ విజేతలుగా పేరు పొందే వారు కొందరే ఉంటారు. అలాంటి విశిష్ట వ్యక్తిత్వం కలిగిన రాజకీయ నాయకులలో, ప్రజా నేతలలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు అగ్రగణ్యులు అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ నాయకులు మన్నవ మోహన కృష్ణ పేర్కొన్నారు. బుధవారం టంగుటూరి ప్రకాశం పంతులు జయంతిని పురస్కరించుకుని గుంటూరులోని ఆయన కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంత రం మోహనకృష్ణ మాట్లాడుతూ... నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో సవాళ్లను అధిగ మించి ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి ఎంతో సేవలు అందించారని అన్నారు. ప్రత్యేకాంధ్ర రాష్ట్ర సాధనలో కీలకమైన పాత్ర పోషించారన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో, ప్రత్యేకాంధ్రప్రదేశ్ ఏర్పాటులో ప్రకాశం పంతులు కృషి చేశారని అన్నారు. ప్రకాశం బ్యారేజీ నిర్మాణంతో పాటు ముఖ్యమంత్రిగా టంగుటూరి రాష్ట్రాభివృద్ధికి చేసిన సేవలను ఈ సందర్భంగా మోహన కృష్ణ కొనియాడారు. విద్యార్థిగా, శిష్యుడిగా, గురువుగా, పత్రికా సంపాదకుడిగా, రాజకీయ నాయకుడిగా ప్రతి సందర్భంలో నమ్మిన సిద్ధాంతానికి నిలబడిన ప్రకాశంలోని పట్టుదల, నిష్కళంక వ్యక్తిత్వం భావితరాలకు ఆదర్శనీయం అని మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ఎన్ అర్ ఐ టీడీపీ నాయకులు గుత్తికొండ సూర్య, గుంటూరు పార్లమెంట్ టీఎన్‌టీయూసీ అధ్యక్షుడు దొంత నాగ గౌడ్, మన్నవ రఘు, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ బాజీ, మస్తాన్ వలి, సుంకర నాని, తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డీజిల్ మాఫియాకి అడ్డాగా చిత్తూరు

**- చెక్‌పోస్ట్ అధికారుల నిర్లక్ష్యంతో వేల లీటర్ల దోపిడీ**

**- చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు టీడీపీ నేతల ఫిర్యాదు**



చిత్తూరు (చైతన్యరథం): డీజిల్ మాఫియాకు చిత్తూరు జిల్లా అడ్డాగా మారిపోయిందని, చెక్ పోస్టు అధికారుల నిర్లక్ష్యంతో వేల లీటర్లు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి చిత్తూరు జిల్లాకు తరలించి అధికార పార్టీ నేతలు దోపిడికి పాల్పడుతున్నారు. ఈ చర్యతో ప్రభుత్వ ఖజానాతో పాటు డీలర్ల ఆదాయానికి గండి కొడుతున్నారని దీనిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు.

వైసీపీ నాయకులు డబ్బు సంపాదన కోసం సరికొత్త మార్గాన్ని ఎంచుకుంటున్నారని, ఇన్నాళ్లు అక్రమ మద్యం ద్వారా కోట్లు కొల్లగొట్టిన వైసీపీ నాయకులు నేడు డీజిల్ దొంగతనం చేస్తున్నారని అన్నారు. అధికారులు సైతం వైసీప నాయకుల అక్రమ సంపాదనకు పూర్తిగా సహకరిస్తూ... వాటాలు పంచుకుంటున్నారని అన్నారు. జిల్లాలో వైసీపీ నాయకులు చేయని అవినీతి లేదని, ల్యాండ్ , శ్యాండ్, వైన్, మైన్ లు దోచేస్తూ ప్రజల్ని పీక్కుతింటున్నారని అన్నారు.

చెక్ పోస్ట్ వద్ద, అధికారులు వాణిజ్య పన్నుల విభాగం, రవాణా శాఖ అధికారులు, విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్, పెట్రోలియం విభాగంలోని విజిలెన్స్ అధికారులు, మొద్దు నిద్రపోతుందని, కాబట్టే అక్రమార్కులు చెలరేగిపోతున్నారని అన్నారు. డీజిల్ మాఫియా ఆగడాలను అడ్డుకట్ట వేయాలని, ఈ మాఫియాకు సహకరిస్తున్న అధికారులపైన కఠిన చర్యలు తీసుకోవాలని సప్తగిరి ప్రసాద్ డిమాండ్ చేశారు.

## దళిత కాలనీ కాబట్టే ఇంత చిన్నచూపా

**- చవటపాల్లెం బ్రిడ్జి నాలుగేళ్లుగా నిర్మాణం చేయలేక పోవడం వైసీపీ అసమర్థ పాలన**

**- పోలంరెడ్డి దినేష్ రెడ్డి సెల్ఫీ ఛాలెంజ్**



విడవలూరు (చైతన్యరథం) : మండలం పార్లపల్లి పంచాయితి మజరా చవటపాలెం గ్రామానికి వెళ్ళే మార్గంలో నాలుగేళ్ల క్రితం వరదల్లో బ్రిడ్జి దెబ్బతిని ఒక పక్క కూలిపోతే ఈనాటికీ ఆ వంతెన నిర్మాణం చేయకపోవడం ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి అసమర్థ పాలనకు నిదర్శనం అని కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. చవట పాలెం కూలిపోయిన వంతన వద్ద సెల్ఫీ తీసుకుని ఛాలెంజ్ విసిరిన పోలంరెడ్డి దినేష్ రెడ్డి మాట్లాడుతూ దళిత కాలనీ కాబట్టే ప్రసన్న కుమార్ రెడ్డి ఇంత నిర్లక్ష్యంగా ఉన్నారని తెలిపారు. రోజువారీ అవసరాల కోసం పార్లపల్లి పోవాలి అంటే కొడవలూరు మీదగా తిరిగి పోవడం చాలా కష్టంగా ఉందని గ్రామస్థులు అంటున్నారని తెలిపారు.

చవట పాలెం అల్లూరు రోడ్డు అత్యంత దారుణంగా ఉందని, కనీసం ద్విచక్ర వాహనం మీద కూడా పోయే పరిస్థితి లేదని ప్రశ్నిస్తూ అసలు కోవూరు ఎమ్మెల్యే ఉన్నారా అని ఎద్దేవా చేశారు. ప్రసన్న కుమార్ రెడ్డికి నేరుగా సెల్ఫీ ఛాలెంజ్ చేస్తున్నాము ఈ వంతెన బాగుచేసి చూపించే ధైర్యం ప్రసన్నకి ఉందా అని అడుగుతున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య,పార్లమెంట్ తెలుగు రైతు అధికార ప్రతినిధి మాతూరు శ్రీనివాసు లు రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు చెముకుల శ్రీనివా సులు, విడవలూరు మండల తెలుగుయువత అధ్యక్షు డు తాతా బాలకృష్ణ, పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రామిసెట్టి వెంకటేశ్వర్లు, ఎస్. సి.సెల్ అధ్యక్షుడు ఉప్పునూతల అశోక్, ప్రేమ్ పాల్గొన్నారు.

## కుమారదేవంలో ఇసుక రాంప్‌ల వద్ద ధర్నా

**- కొవ్వూరు ద్విసభ్య కమిటీ సభ్యుల ఆందోళన**

**- పాత బిల్లులపైనే అక్రమ ఇసుక తరలింపు**



కొవ్వూరు (చైతన్యరథం): నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, శ్రీ కంఠమణి రామకృష్ణారావు అధ్వర్యంలో కుమారదేవం గ్రామం లోని ఇసుక రాంప్ ల దగ్గర ధర్నా కార్యక్రమం జరిగింది. జెపీ వెంచర్స్ కాంట్రాక్టు మే నెల తో పూర్తి ఐపోయినా, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ మరియు సుప్రీం కోర్టు ఆదేశాలను కూడా కాదని ఆగకుండా అక్రమంగా ఇసుక తవ్వకాలను నిలిపివేయాలని మండల తెలుగు దేశం నాయకులు గ్రామస్తులతో కలిపి ధర్నా చేశారు. పచ్చటి ప్రశాంత వాతావరణంలో నిత్యం ఇక్కడ భక్తులతో ప్రదేశాన్ని ఇసుక కొండల మాదిరిగా తయారు చేశారని దుయ్యబట్టారు. పాత బిల్లుల మీదనే ఇంకా ఇసుక తవ్వకాలు కొనసాగిస్తూ అక్రమ రవాణా చేస్తున్నారని దీన్ని చూస్తూ టీడీపీ ఉపేక్షించదని నినాదాలు చేసారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు వట్టికూటి వెంకటేశ్వర రావు, పొట్రూ శ్రీను, కుమారదేవం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొరిజాల సురేష్ , యండపల్లి వీర్రాజు , భోగవల్లి శేషగిరి, దళిత సొసైటీ ప్రెసిడెంట్ కాట్రూ చినబాబు సెక్రటరీ లక్ష్మణ్ రావు, దళిత సొసైటీ సభ్యులు, దళిత నాయకులు పంచాయతి వార్డ్ మెంబర్లు పార్టీ కుటుంబ సభ్యులు, కార్యకర్తలు ,కుమారదేవం గ్రామస్తులు పాల్గొన్నారు.

## జయదేవ్ ఇమేజ్ ను దెబ్బతీయడానికే వైసీపీ ఫేక్ ప్రచారం

- మండిపడ్డ టీడీపీ మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్



గుంటూరు (చైతన్యరథం) : గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్‌పై వైసీపీ సోషల్ మీడియా అసత్య ప్రచారాలు చేస్తూ... ఆయన వ్యక్తిత్వానికి భంగం కలిగించేలా వ్యవహరించడం దుర్మార్గమని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మండిపడ్డారు. వైసీపీ సోషల్ మీడియాలో లోకేష్ పాదయాత్రను గల్లా జయదేవ్ విమర్శిస్తూ సోషల్ మీడియాలో వైసీపీ ఫేక్ ప్రచారం మొదలుపెట్టిందని దీనిపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆలపాటి రాజేంద్రప్రసాద్ డిమాండ్ చేశారు. పార్లమెంట్ సమావేశాల్లో అమరావతి రాజధానిపై గళం వినిపించిన గొప్ప నేత.... తెలుగు జాతి గౌరవాన్ని నిలిపిన ఏకైక నాయకుడు ఎంపీ గల్లా జయదేవ్ అని అలాంటి వ్యక్తిపై సైతం వైసీపీ సోషల్ మీడియా తప్పుడు రాతలు రాయడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో జయదేవ్ పరిశ్రమలను కాలుష్యం పేరుతో వైసీపీ ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురి చేసి వ్యాపారాన్ని దెబ్బతీయాలనే కుట్రకు వైసీపీ ప్రభుత్వం పూనుకుందన్నారు. కల్తీసారా అమ్ముకునే ప్రభుత్వం కొన్ని వేల మందికి ఉపాధి కల్పిస్తున్న సంస్థపై తప్పుడు కేసులు పెట్టడం దారుణమన్నారు. నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలిపోయాయని, ఫలితంగా రాష్ట్రంలో నిరుద్యోగ శాతం రోజురోజుకు పెరిగిపోతుందన్నారు. మార్గదర్శి చిట్‌ఫండ్‌పై అక్రమ కేసులు, గీతం విద్యాసంస్థలపై దాడి చేసి ప్రహరీ గోడ కూలగొట్టడం వంటి కక్ష సాధింపు చర్యలు ఏపీలో నిత్యకృత్యం అయ్యాయన్నారు. జగన్ అండ చూసుకుని శ్యాండ్, ల్యాండ్, మైన్, వైన్ ఇలా అన్ని విధాలుగా రాష్ట్రంలో విచ్చలవిడిగా దోపిడికి పాల్పడుతున్నారని అన్నారు. కోర్టు ఆదేశాలను సైతం దిక్కరిస్తూ ఇసుక తవ్వకాలు చేపట్టడమే కాకుండా ప్రశ్నించిన వారిపై దాడులకు తెగబడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాలు సర్వనాశమైయ్యాయని రాష్ట్రం తిరిగి అభివృద్ధి సాధించాలంటే రాబోయే రోజుల్ల టీడీపీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

ఎలాగైనా గల్లా జయదేవ్‌ను దెబ్బతీయాలనే లక్ష్యంతో వైసీపీ మూకలు సోషల్ మీడియా వేదికగా ఫేక్ ఐడీలో లోకేష్ యాత్రపై దుష్ప్రచారం చేస్తున్నారని, ఇటువంటి చర్యలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిట్టాబత్తిన చిట్టిబాబు వ్యాఖ్యానించారు. యువగళం పాదయాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి వైసీపీ నాయకులు తట్టుకోలేక ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, వైసీపీ నాయకులు ఇంతకంటే చేసేదేం లేదని గుంటూరు నగర పార్టీ అధ్యక్షుడు డేగల ప్రభాకర్ అన్నారు. జయదేవ్ చేసిన ఆరోపణలపై వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మద్దిరాల ఇమ్మానుయేల్, బొబ్బిలి రామారావు, తాడివాక సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు..

## మహిళా అభ్యున్నతే టీడీపీ లక్ష్యం... అదే మహాశక్తి

- గుంటూరులో నసీర్ ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమం



గుంటూరు (చైతన్యరథం): మహిళా అభ్యున్నతే టీడీపీ లక్ష్యమని అదే మహాశక్తి అని గుంటూరు తూర్పు నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌ఛార్జ్ మొహమ్మద్ నసీర్ వ్యాఖ్యానించారు. బుధవారం నియోజకవర్గ పరిధిలో నసీర్ ఆధ్వర్యంలో మహాశక్తి కార్యక్రమం అట్టహాసంగా చేపట్టారు. మహాశక్తి రథాన్ని జండా ఊపి ప్రారంభించారు. టీడీపీ ఆవిర్భావం నుంచి మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. మహానాడు వేదికగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ మేనిఫెస్టోలో మహిళా శక్తి అని మహిళలపై వరాల జల్లు కురిపించడం జరిగిందన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తల్లికి వందనం పేరుతో రూ.15000, ఆడబిడ్డ నిధి నుంచి రూ.1500, దీపం పేరుతో ప్రతి ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సౌకర్యాలు కల్పిస్తామన్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని పార్టీ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళా అధ్యక్షురాలు వజ్జలక్ష్మి, అంగన్వాడీ అధ్యక్షురాలు చీదర్ల మల్లికా, రాష్ట్రా మహిళా కార్యదర్శి గుడిపల్లి వాణి, కొప్పారావూరి షేక్ సలీమ తదితరులు పాల్గొన్నారు.

### వెంకటాపురం - తోపుదుర్తి గ్రామాల్లో

# నకిలీ ఓట్లపై చర్చకు సిద్ధమా!

- ఓటరు జాబితా వెరిఫికేషన్ పూర్తైనా.. ఇంకా 35వేల ఓట్లు ఉన్నాయి
- గత ఎన్నికల్లో ఈ ఓట్లతోనే ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి గెలిచారు
- మీ ఆటలు చెల్లనివ్వం.. మాజీ మంత్రి పరిటాల సునీత కౌంటర్



రాప్తాడు (చైతన్యరథం) : మా స్వగ్రామం వెంకటాపురం అయినా సరే.. మీ స్వగ్రామం తోపుదుర్తిలో అయినా సరే దొంగ ఓట్ల మీద నువ్వు చర్చకు సిద్ధమా అంటూ మాజీ మంత్రి పరిటాల సునీత సవాల్ విసిరారు. బట్టకాల్చి మోహం మీద వేస్తామంటే కుదురదు ప్రకాష్ రెడ్డి అంటూ సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతపురంలోని తన నివాసంలో ఆమె మాట్లాడుతూ గత ఎన్నికల్లో నియోజకవర్గంలో 40వేలకు పైగా దొంగ ఓట్లు ఎక్కించుకున్నావ్.. ఆ ఓట్లతోనే నీకు అంత మెజార్టీ వచ్చిందన్నారు. ఇప్పుడు కూడా అదే చేయాలని ప్రయత్నిస్తున్నావంటూ విమర్శించారు. 2018లో మీ దొంగ ఓట్ల తతంగం అంతా నడిచిందన్నారు. ఆ రోజు మేము అభివృద్ధి, ప్రజలు అంటూ తిరుగుతుంటే.. మీరు ఇలాంటి కుట్రల్లో ఉన్నారన్నారు. మీకు సహకరించే అధికారులను అడ్డం పెట్టుకుని.. దొంగ ఓట్లు చేయించుకున్నారని.. కనీసం మాకు అభ్యంతరాలు చెప్పే అవకాశం కూడా ఆ రోజు ఇవ్వలేదన్నారు. అందుకే మీరు ఆ ఓట్లతో గెలిచారన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే ఓటరు జాబితా వెరిఫికేషన్ పూర్తైంది.. కానీ ఇంకా 35వేల ఓట్లు మిగిలే ఉన్నాయి. ఆ ఓట్లన్నీ ఎక్కుడున్నాయో అధికారులు సమగ్రంగా విచారణ చేయాలన్నారు. గతంలో మేము దొంగ ఓట్లపై ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదన్నారు. కానీ ఇప్పుడున్న కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తే... కొంత వరకు వాటిని అరికట్టారన్నారు. ఇంకా చాలా ఓట్లు నకిలీవి ఉన్నాయన్నారు. అసలు ఎంతో మంది తహసీల్దార్ స్థాయి అధికారులు ఖాలీగా ఉంటే.. మీరు రాప్తాడుకు లక్ష్మీనరసింహం ను ఇన్‌ఛార్జి తహసీల్దార్ గా ఎందుకు తెచ్చుకున్నారని ప్రశ్నించారు. ఏఈఆర్‌ఓ గా నియమించుకుని ఇష్టానుసారంగా దొంగ ఓట్లు ఎక్కిస్తున్నారని ఆరోపించారు. పైగా తామే ఇదంతా చేస్తున్నామని సిగ్గులేకుండా అబద్ధాలు చెబుతావా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు మా ఓట్లు తొలగించండి అని ఎవరైనా దరఖాస్తు చేసుకుంటారా.. అసలు రాజకీయ పార్టీలకు బీఎల్‌ఏలను నియమించుకునే అవకాశం ఎందుకిచ్చారని ప్రశ్నించారు. ఓట్లపై అభ్యంతరాలు ఉంటే చెప్పమని ఎన్నికల కమిషనే చెబుతోందన్నారు. మీ ఊళ్లో 476 వరకు దొంగ ఓట్లు ఉన్నాయని.. మీ అన్న చందుకు రెండు చోట్ల ఓట్లు ఉన్నాయి.

ప్రొద్దుటూరులో ఉన్న వారి ఓట్లు ఇక్కడికెలా వచ్చాయని ఆమె ప్రశ్నల వర్షం కురిపించారు. అసలు మీ ఊళ్లోకి బీఎల్‌ఓలను రానివవ్వరని... డోర్ టూ డోర్ ఓటర్ వెరిఫికేషన్ జరగనివ్వరన్నారు. మీ అన్న రాజారెడ్డి అందర్నీ భయపెడుతున్నారని.. ఆరోపించారు. తోపు దుర్తిలో ఓట్లపై విచారణ చేస్తే.. అసలు దొంగలు ఎవరో దొరలు ఎవరో తేలుతుందన్నారు. వెంకటాపురంలో ఓట్లపై కూడా మేము విచారణకు సిద్ధంగా ఉన్నామన్నారు. అధికారం మీ దగ్గర ఉంది... అధికారులు మీ మాట వింటారా మా మాట వింటారా.. అంటూ సునీత ప్రశ్నించారు.

# గిరిజన హక్కులకై ఉద్యమించాలి

- సమిష్టి పోరాటంతో ప్రభుత్వంపై పోరాటం చేయాలి
- కోల్పోయిన సంక్షేమం తిరిగి పొందాలంటే టీడీపీ అధికారంలోకి రావాలి
- రాష్ట వ్యాప్తంగా ఉన్న ఎస్టీ సెల్ కమిటీలు బలోపేతం చేయాలి
- ఎం. ధారు నాయక్, దన్ను దొర



అమరావతి (చైతన్యరథం) : రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గిరిజనలను వైసీపీ ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని, గిరిజన సంక్షేమాన్ని పట్టించుకోని జగన్‌రెడ్డిని ఇంటికి పంపించడమే లక్ష్యంగా గిరిజన బిడ్డలు సమిష్టి పోరాటం చేయాలని టీడీపీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్‌బాబు పిలుపునిచ్చారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు ఎం. ధారు నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి విశిష్ట అతిథిగా మన్యం ఎస్టీ సెల్ అధ్యక్షుడు దొన్ను దొర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్టీ సెల్ బలోపేతం కోసం తీసుకోవాల్సిన అంశాలపై ప్రధానంగా ఈ సమావేశంలో చర్చించారు. రాష్ట్రంలో ఎస్టీలపై జరుగుతున్న దాడులు, గిరిజనులపై జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను ప్రతిఒక్కరూ ఎండగట్టాలని అశోక్‌బాబు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలని, వైసీపీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత గిరిజనుల మీద అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ధారు నాయక్ మాట్లాడుతూ... నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో గిరిజనులకు అన్యాయం చేస్తున్న జగన్‌రెడ్డి... గిరిజనులు ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలని కోరుతుంటే గంజాయి సాగుకే యువతను పరిమితం చేయడం దుర్మార్గమన్నారు. మైదాన ప్రాంతాల్లో 41 నియోజకవర్గాల్లో గిరిజనులు అధికంగా ఉన్నారని, టీడీపీని బలోపేతం చేసి.. రాష్ట్ర వ్యాప్తంగా మైదాన ప్రాంతాల్లోని కమిటీలు పూర్తి చేసి గిరిజన సెల్‌?ని పూర్తిస్థాయిలో బలోపేతం చేయాలన్నారు. గిరిజనుల అమాయకత్వాన్ని అసరగా చేసుకుంటున్న వైసీపీ ప్రభుత్వం గిరిజనుల కోసం కేటాయించిన నిధులను దారిమళ్లించి కోట్ల రూపాయలు దోచుకుంటుందన్నారు. వైసీపీ పాలనలో గిరిజనులు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని, గిరిజనులకు గత ప్రభుత్వాలు అందజేసిన 16 సంక్షేమ పథకాలను జగన్ రెడ్డి ప్రభుత్వం రద్దు చేయడంతో గిరిజనులు దిక్కు తోచని స్థితిలో ఉన్నారని అన్నారు. ఉపముఖ్య మంత్రి పదవిలో రాజన్నదొర ఉన్నప్పటికి ఆయన కేవలం నియోజకవర్గానికే పరిమితం కావడం బాధాకరమని, గిరిజనులకు కేవలం అలంకారం కోసమే డిప్యూటీ సీఎం పదవి కట్టబెట్టారని దాని వలన ఎటువంటి ఉపయోగం లేదన్నారు. ఏజెన్సీ ప్రాంత ఎస్టీ సెల్ అధ్యక్షులు దొన్ను దొర మాట్లాడుతూ.. జీవో నెం.3 కారణంగా గిరిజనులకు తీవ్ర నష్టం కలుగుతోందని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారన్నారు. ఐటీడీఏలో అవినీతి ఏరులై పారుతున్నా పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు. వైసీపీ శవరాజకీయాలతో గిరిజనులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. గిరిజనుల సమస్యలు పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తేనే గిరిజనులకు న్యాయం జరుగుతుందన్నారు. 2024 ఎన్నికల్లో టీడీపీని అధికారంలోకి తీసుకురావాలని, టీడీపీ అధికారంలోకి వస్తేనే గిరిజనులు కోల్పోయిన హక్కులు సంక్షేమాన్ని పొందగలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మొగిలి కల్లయ్య, ఎస్టీ సెల్ నాయకురాలు కళావతి, సోమ్లా నాయక్, ప్రసాద్, ఎస్టీసెల్ పార్లమెంట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



అంబేద్కర్ కోనసీమలో ఇసుక దోపిడీ అరికట్టాలని పి.గన్నవరం నియోజకవర్గ టీడీపీ బృందం డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చాకలిపాలెం వద్ద నిల్వ చేసిన ఇసుక స్టాక్ వద్ద వారు సెల్ఫీ ఛాలెంజ్ విసిరారు. వీరిలో రాష్ట్ర నాయకులు డొక్కా నాథ్ బాబు, మోకా ఆనంద్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కుప్పకూలిన రైల్వే బ్రిడ్జి...

- 17 మంది కార్మికుల మృతి



ఐజ్వాల్ : మిజోరంలోని ఐజ్వాల్‌లో నిర్మాణంలో ఉన్న ఒక రైల్వే బ్రిడ్జి కుప్పకూలడంతో 17 మంది కార్మికులు దుర్మరణం పాలయ్యారు. ఐజ్వాల్‌కు 20 కిలోమీటర్ల దూరంలోని సాయిరంగ్ ఏరియాలో ఈ ఘటన చోటుచేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. నిర్మాణ పనులు జరుగుతుండగా ఈ ఘటన జరిగింది. సమాచారం తెలిసిన వెంటనే రైల్వే అధికారుల బృందం, జోన్ సీనియర్ అధికారులు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. సహాయక కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రమాద సమయంలో 40 మంది కూలీలు అక్కడే ఉన్నట్టు తెలుస్తోంది. కురుంగ్ నదిపై బైరాబీని సారంగ్‌తో కలిపే రైల్వే వంతెన నిర్మాణంలో ఉంది.

## నదిలోకి దూసుకెళ్లిన బస్సు..

- 8 మంది మృతి

నేపాల్: ధడింగ్ జిల్లాలో ప్రయాణికులతో వెళ్తున్న ఓ బస్సు అదుపుతప్పి నదిలోకి దూసుకెళ్లింది. ఈ దుర్ఘటనలో 8 మంది ప్రాణాలు కోల్పోగా.. పలువురు గాయపడ్డారు.

ఖాట్మాండు నుంచి 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న బెనీ హిల్లీ జిల్లాకు వెళ్తున్న బస్సు రాజధానికి 60 కిలోమీటర్ల దూరంలో ఉన్న గజూరి వద్ద బుధవారం ఉదయం ప్రమాదానికి గురైంది. అదుపుతప్పి త్రిశూలి నది లోకి పడిపోయింది. ఈ ఘటనలో 8 మంది ప్రాణాలు కోల్పోగా.. సుమారు 19 మంది గాయపడ్డారు. 'గజూరి రూరల్ మున్సిపాలిటీ ప్రాంతంలో ఈ ఉదయం బస్సు ప్రమాదానికి గురైంది. గల్లంతైన వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి' అని ధడింగ్ ఎస్పీ గౌతమ్ మిశ్రా తెలిపారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఆరుగురు పురుషులున్నట్లు తెలిపారు.

## ఆయిల్ ట్యాంకర్, రోల్స్ రాయిస్ ఢీ..

- ట్యాంకర్‌లోని ఇద్దరు మృతి
- కారులో ఉన్నవారంతా క్షేమం



చండీగఢ్: అయిల్ ట్యాంకర్, రోల్స్ రాయిస్ ఢీ కొన్న ప్రమాదంలో ట్యాంకర్‌లో ఉన్న ఇద్దరు మరణించారు. లగ్జరీ కారులో ప్రయాణించిన ముగ్గురు ప్రాణాలతో బయటపడ్డారు. హర్యానాలోని నూహ్ జిల్లాలో ఈ సంఘటన చోటుచేసుకుంది. ఢిల్లీ- ముంబై-బరోడా ఎక్స్‌ప్రెస్‌వేలోని ఉమ్రి గ్రామ సమీపంలో రాంగ్ రూట్‌లో వచ్చిన అయిల్ ట్యాంకర్ వేగంగా వెళ్తున్న రోల్స్ రాయిస్‌ను ఢీకొట్టగా, ట్యాంకర్ బోల్తాపడంది. లగ్జరీ కారుకు మంటలంటు కున్నాయి. కాగా, రోల్స్ రాయిస్ వెనుకే మరో కారులో వస్తున్న బంధువులు వేగంగా స్పందించారు. ట్యాంకర్‌ను ఢీకొని మంటల్లో కాలిపోతున్న లగ్జరీ కారులో చిక్కుకున్న ముగ్గురిని వెంటనే బయటకు తీశారు. చండీగఢ్‌కు చెందిన దివ్య, తస్వీర్, ఢిల్లీకి చెందిన వికాస్ అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడ్డారు. గాయపడిన వారిని గురుగ్రామ్‌లోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మరోవైపు రోల్స్ రాయిస్‌ను ఢీకొట్టి బోల్తాపడిన ఆయిల్ ట్యాంకర్‌లోని డ్రైవర్ రామ్‌ప్రీత్, అతడి సహాయకుడు కుల్దీప్ మరణించారు. మృతులిద్దరూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన వారు. అందులో ఉన్న మరో వ్యక్తి గౌతమ్ గాయపడినట్లు చెప్పారు.

# చంద్రయాన్-3 దశాబ్దాల కృషి ఫలితం





- అద్భుత విజయం సాధించిన ఇస్రో బృందానికి అభినందనలు తెలిపిన కాంగ్రెస్ నేత
- ఇది మన శాస్త్రవేత్తల కష్టానికి ఫలితమన్న రాహుల్ గాంధీ
- 1962 నుండి ప్రయోగాల్లో కొత్త ఆవిష్కరణలు చేపడుతోందని వెల్లడి

ఢిల్లీ : చంద్రయాన్-3 విజయవంతం కావడంతో ఇస్రో శాస్త్రవేత్తలకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా అనుసంధాన వేదిక ఎక్స్ (ట్విట్టర్)లో ట్వీట్ చేశారు. అద్భుతమైన విజయం సాధించిందుకు ఇస్రో బృందానికి అభినందనలు అని, నిర్దేశించిన చంద్రుడి దక్షిణ ధృవంపై విక్రమ్ ల్యాండర్ సాఫ్ట్ ల్యాండ్ అయిందని, ఇది మన శాస్త్రవేత్తల కష్టఫలం, అలాగే దశాబ్దాల మన కృషి ఫలితమని పేర్కొన్నారు. 1962 నుండి అంతరిక్ష ప్రయోగాల్లో భారత్ కొత్త ఆవిష్కరణలు చేపడుతోందని, కలలుగనే యువతకు స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు.

## ప్రభుత్వ స్కూల్‌లో కూలిన స్లాబ్

- మహిళా టీచర్ మృతి, మరో ముగ్గురికి గాయాలు



చండీగఢ్ : ప్రభుత్వ స్కూల్‌లోని స్టాఫ్ రూమ్ పైనున్న స్లాబ్ కూలింది. ఈ సంఘటనలో ఒక మహిళా టీచర్ మరణించగా మరో ముగ్గురు గాయపడ్డారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రక్షించాయి. పంజాబ్‌లోని లూథియానా జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బద్దోవాల్ గ్రామంలోని ప్రభుత్వ సీనియర్ సెకండరీ పాఠశాల పైకప్పు బుధవారం కూలింది. స్టాఫ్ రూమ్ పైనున్న స్లాబ్ కూలడంతో ఆ గదిలో ఉన్న నలుగురు ఉపాధ్యాయులు శిథిలాల కింద చిక్కుకున్నారు.

కాగా, ఈ సమాచారం అందుకున్న వెంటనే ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఆ స్కూల్ వద్దకు చేరుకున్నాయి. శిథిలాల కింద చిక్కుకున్న టీచర్లను బయటకు తీశారు. తీవ్రంగా గాయడిన మహిళా టీచర్‌ను ఆసుపత్రికి తరలించారు. అయితే ఆమె అప్పటికే మరణించినట్లు డాక్టర్లు తెలిపారు. గాయపడిన మరో ముగ్గురు టీచర్లకు చికిత్స అందిస్తున్నారు. స్లాబ్ కూలినప్పుడు విద్యార్థులు కూడా స్కూల్‌లోనే ఉన్నారు. అయితే వారికి ఏ ప్రమాదం జరుగలేదు.

మరోవైపు 1960లో నిర్మించిన ఆ ప్రభుత్వ స్కూల్ శిథిలావస్థతకు చేరుకున్నది. దీంతో రెండో అంతస్తులో మరమ్మతు పనులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మొదటి అంతస్తులోని స్లాబ్ పెచ్చులు ఊడి కింద ఉన్న స్టాఫ్ రూమ్ స్లాబ్‌పై పడ్డాయి. దీంతో ఆ స్లాబ్ కూలినట్లు తెలుస్తున్నది. కాగా ఈ సంఘటనపై దర్యాప్తు జరిపి నివేదికను ప్రభుత్వానికి అందజేస్తామని అధికారులు తెలిపారు.

## లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తాం..



లక్నో: ఈ ఏడాది చివర్లో పలు రాష్ట్రాలకు జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తామని నెలరోజుల క్రితం బీఎస్పీ ప్రకటించిన నేపథ్యం లో లోక్‌సభ ఎన్నికల విషయం లోనూ ఆ పార్టీ తాజాగా స్పష్టత ఇచ్చింది. వచ్చే ఏడాది జరుగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయాలని ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మాయావతి సారథ్యంలోని బహుజన్ సమాజ్ పార్టీ నిర్ణయించింది. ఒంటిరిగా పోటీచేయాలంటే ప్రతిగామంలోనూ క్యాడర్‌ను పటిష్టం చేసుకోవాలి. సమాజంలోని అన్నివర్గాలనూ కలుపుకుని వెళ్లాలి.

పార్టీ కార్యకర్తలకు గతంలో ఇచ్చిన అదేశాల పురోగతిని పార్టీ నేతలతో జరిపిన సమావేశంలో మాయావతి సమీక్షించారు. లోక్‌సభ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక విషయంలో కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కూడా అమె ఆదేశించారు" అని బీఎస్పీ ఒక ప్రకటనలో తెలిపింది. గతంలో పొత్తులు పెట్టుకున్నప్పుడు పార్టీ ఓట్లు భాగస్వాములకు పడ్డాయని, కానీ బీఎస్పీకి తమ ఓట్లు బదిలీ చేయాలనే ఆలోచన భాగస్వామ పార్టీలకు కలగలేదని అ ప్రకటన పేర్కొంది. కాగా, త్వరలో జరుగనున్న రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీఎస్పీ ఒంటరిగా పోటీ చేస్తుందని గత నెలలో బీఎస్పీ ప్రకటించింది.

## ఏడాదిలో రెండుసార్లు బోర్డు పరీక్షలు

- ఇంటర్ విద్యార్థులు విధిగా రెండు భాషలు అభ్యసించాలి
- కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ: ఇకపై ఏడాదికి రెండుసార్లు బోర్డు పరీక్షలు జరుగనున్నాయి. విద్యార్థులు తమ ప్రిపరేషన్‌కు అనుగుణంగా బోర్డు పరీక్షలు రాయవచ్చు. అలాగే రెండు బోర్డు పరీక్షలు రాసిన వారు ఆయా సబ్జెక్టుల్లో సాధించిన ఉత్తమ మార్కులను ఎంపిక చేసుకోవచ్చు. 11, 12వ తరగతి విద్యార్థులు విధిగా రెండు భాషలను అభ్యసించాలి. వీటిలో ఒకటి తప్పనిసరిగా భారతీయ భాష అయ్యి ఉండాలి. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త విద్యావిధానాన్ని (ఎన్ఈపీ) అనుసరించి విద్యా వ్యవస్థలో చోటుచేసుకోనున్న కీలక మార్పుల గురించి కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ బుధవారం వెల్లడించింది. ప్రస్తుతం అనుసరిస్తున్న బోర్డు పరీక్షల విధానాన్ని మరింత సరళీకృతం చేసేందుకు ఏడాదిలో రెండుసార్లు బోర్డు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపింది. తద్వారా విద్యార్థులకు తగినంత సమయం, బాగా రాసేందుకు అవకాశం ఉంటుందని చెప్పింది.

పూర్తిగా పట్టు సాధించిన సబ్జెక్టులను ముందుగా బోర్డు పరీక్షల్లో రాసుకోవచ్చని, అలాగే బెస్ట్ మార్కులను ఎంపిక చేసుకోవచ్చని పేర్కొంది. కొత్త పాఠ్యప్రణాళిక ప్రకారం 11, 12 తరగతులలోని సబ్జెక్టుల ఎంపిక కేవలం ఆర్ట్స్, సైన్స్, కామర్స్ వంటి గ్రూపులకు మాత్రమే పరిమితం కాదని చెప్పింది. 2024 అకడమిక్ సెషన్‌కు సంబంధించిన పాఠ్యపుస్తకాలను ఈ మేరకు రూపొందించినట్లు వెల్లడించింది.

మరోవైపు 'ఆన్ డిమాండ్' పరీక్షలను



నిర్వహించే సామర్థ్యాన్ని స్కూల్ బోర్డులు నిర్ణీత గడువులోగా అభివృద్ధి చేసుకోవాలని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సూచించింది. అలాగే బోర్డు పరీక్షల ప్రశ్నాపత్రాలు రూపొందించేవారు, మూల్యాంకనం చేసేవారు సంబంధిత యూనివర్సిటీ గుర్తింపు కోర్సులను విధిగా పూర్తి చేయాలని స్పష్టం చేసింది.

# ఆఫ్రికన్ యూనియన్‌కు జీ 20 గ్రూప్‌లో శాశ్వత సభ్యత్వం

## బ్రిక్స్ మద్దతుపై మోదీ ఆశాభావం - బ్రిక్స్ విస్తరణకు భారత్ మద్దతిస్తుందని స్పష్టీకరణ

జోహన్నెస్‌బర్గ్: ఆఫ్రికన్ యూనియన్‌కు జీ 20 గ్రూప్‌లో శాశ్వత సభ్యత్వం కల్పించాలన్న భారత్ ప్రతిపాదనకు బ్రిక్స్ దేశాలన్నీ మద్దతు ఇస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం ఆశాభావం వ్యక్తం చేశారు. అదే సమయంలో బ్రిక్స్ విస్తరణకు భారత్ మద్దతు ఇస్తుందని స్పష్టం చేశారు. జోహన్నెస్‌బర్గ్‌లో బుధవారం జరిగిన బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా) 15వ శిఖరాగ్ర సమావేశంలో మోదీ ప్రసంగిస్తూ, జీ 20 అధ్యక్ష స్థానంలో ఉన్న భారతదేశం గ్లోబల్ సౌత్ (దక్షిణార్థ గోళం) దేశాల సమస్యలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 9 ,10 తేదీల్లో జీ 20 శిఖరాగ్ర సమావేశం జరుగనుందన్నారు. జీ 20లో సభ్యులుగా ఉన్న అన్ని బ్రిక్స్ దేశాలు.. ఆఫ్రికన్ యూనియన్‌కు జీ 20 శాశ్వత సభ్యత్వం ఇవ్వాలనే భారత్ ప్రతిపాదనకు మద్దతు ఇవ్వాలని కోరారు. బ్రిక్స్ భాగస్వాములందరూ కూడా జీ 20 సహా అన్ని అంశాల్లోనూ కలిసే ఉన్నారని నేను కచ్చితంగా భావిస్తున్నానన్నారు. మా ప్రతిపాదనకు బ్రిక్స్ మద్దతిస్తుందని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. బ్రిక్స్ గత రెండు దశాబ్దాలలో సుదీర్ఘమైన, అద్భుతమైన ప్రస్థానాన్ని సాగించింది.. ఈ ప్రయాణంలో, మేము కూడా అనేక విజయాలు సాధించామన్నారు. బ్రిక్స్ ఎజెండాకు కొత్త మార్గాన్ని అందించడానికి, రైల్వే రీసెర్చ్ నెట్‌వర్క్, ఎంఎస్ఎంఈల మధ్య సన్నిహిత సహకారం, ఆన్‌లైన్ బ్రిక్స్ డేటాబేస్‌లు, స్టార్ట్-అప్ సంస్థల వంటి విషయాలపై భారతదేశం సూచనలను అందించిందని ప్రధాన మంత్రి చెప్పారు. ఈ అంశాల్లో చాలా పురోగతి సాధించామని మోదీ సంతోషం



వ్యక్తం చేశారు. బ్రిక్స్ విస్తరణకు భారత్ మద్దతును కూడా ఆయన ప్రకటించారు. అంతరిక్ష పరిశోధన, వాతావరణ పర్యవేక్షణపై దృష్టి సారించే బ్రిక్స్ అంతరిక్ష అన్వేషణ కన్సార్టియంతో సహకారాన్ని కూడా ఆయన ప్రతిపాదించారు. గ్లోబల్ సౌత్ అభివృద్ధిలో కొత్త డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ బ్రిక్స్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. బ్రిక్స్ విస్తరణపై ఏకాభిప్రాయంతో ముందుకు వెళ్లడాన్ని భారతదేశం స్వాగతిస్తోందన్నారు. బ్రిక్స్‌ను భవిష్యత్తు సవాళ్లకు సిద్ధంగా ఉన్న సంస్థగా మార్చేందుకు, మనం మన సమాజాలను కూడా అందుకు సిద్ధంగా ఉంచాలి, సాంకేతికత ఇందులో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు.

రాబోయే సంవత్సరాల్లో భారతదేశం ప్రపంచ వృద్ధికి చోదక శక్తిగా అవతరిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. త్వరలో ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో సంక్షోభం ఉన్నప్పటికీ, భారతదేశం నేడు ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతోందన్నారు. వివిధ రంగాలలో చేపట్టిన సంస్కరణల గురించి ప్రధాన మంత్రి ప్రస్తావిస్తూ, భారత ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా అమలు చేసిన సంస్కరణల కారణంగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను పెంపొందించిందన్నారు. ప్రజాసేవ, సుపరిపాలనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన పేర్కొన్నారు. ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) పథకం పారదర్శకతను పెంచిందని, అవినీతిని తగ్గించిందని మోదీ తెలియజేసారు. డిజిటల్ లావాదేవీలపై ప్రధాని మోదీ మాట్లాడుతూ, ఈ రోజు భారతదేశంలో యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ)ను వీధి వ్యాపారుల నుండి పెద్ద షాపింగ్ మాల్స్ వరకు అన్ని స్థాయిలలో చెల్లింపులకు వాడుతున్నారన్నారు. కోవిడ్ స్థితిస్థాపకమైన మరియు సమ్మిళిత సరఫరా గొలుసుల యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేసిందని మరియు దీని కోసం పరస్పర విశ్వాసం, పారదర్శకత యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. బ్రిక్స్‌లు కలిసి ప్రపంచ సంక్షేమానికి, ముఖ్యంగా గ్లోబల్ సౌత్‌కు గణనీయంగా దోహదపడతాయని కూడా ఆయన నొక్కి చెప్పారు. భారతదేశ అభివృద్ధి ప్రయాణంలో పాల్గొనాల్సిందిగా బ్రిక్స్ వ్యాపారవేత్తలను కూడా ప్రధాని ఆహ్వానించారు.

## ఇస్రోకి నాసా అభినందనలు

చంద్రునిపై చంద్రయాన్-3 విజయవంతంగా సాఫ్ట్-ల్యాండింగ్ చేయడంతో 8 నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్ బుధవారం ఇస్రో(ISRO) చారిత్రాత్మక విజయానికి అభినందనలు తెలిపింది. చంద్రయాన్-3 చంద్ర సౌత్ పోల్ ల్యాండింగ్ అయ్యినందుకు NASA అడ్మినిస్ట్రేటర్ బిల్ నెల్సన్ అభినందనలు తెలిపారు. చంద్రయాన్ 3 సక్సెస్‌తో చరిత్రలో భారత్ కొత్త అధ్యాయనం లిఖించింది. చంద్రుడి దక్షిణ ధృవంపై ల్యాండ్ అయిన ఫస్ట్ దేశంగా చరిత్రకెక్కింది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా భారత్‌కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ఇస్రో సైంటిస్టుల ప్రతిభను కొనియాడుతున్నారు. అంతరిక్ష నౌకను విజయవంతంగా ల్యాండ్ చేసిన 4వ దేశంగా భారతదేశానికి అభినందనలు. ఈ మిషన్‌లో భారత్ కూడా భాగస్వామి అయినందుకు తాము సంతోషిస్తున్నామని ట్వీట్ చేశారు.

## పాకిస్తాన్‌లో వరదల కారణంగా లక్ష మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు

ఇస్లామాబాద్: పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌లోని ముంపు గ్రామాల నుండి దాదాపు 100,000 మంది ప్రజలను ఖాళీ చేయించారు, అగస్ట్ 23న అత్యవసర సేవలు తెలిపాయి. ఆగస్టు 20న సట్లెజ్ నది ఒడ్డున ప్రవహించడంతో సెంట్రల్ ప్రావిన్స్‌లోని అనేక వందల గ్రామాలు, వేల ఎకరాల పంట భూములు ముంపునకు గురయ్యాయని, అత్యవసర సేవలు నివాసితులు, పశువులను ఎత్తైన ప్రదేశాలకు తరలించడానికి పని చేస్తున్నారు. పంజాబ్ ప్రభుత్వ అధిపతి, మొహ్సిన్ నక్వీ మాట్లాడుతూ, రుతుపవనాల వర్షాలు భారతదేశంలోని అధిక రిజర్వాయర్ నీటిని సట్లెజ్ నదిలోకి విడుదల చేయాలని అధికారులను ప్రేరేపించాయని, దీనివల్ల సరిహద్దులో పాకిస్తాన్ వైపున దిగువకు వరదలు వచ్చాయి.

# ప్రముఖ గణిత శాస్త్రవేత్త సీఆర్ రావు కన్నుమూత

వాషింగ్టన్: భారత్‌కు చెందిన ప్రపంచ ప్రఖ్యాత గణాంక గణిత శాస్త్రవేత్త కల్యంపూడి రాధాకృష్ణారావు (102) కన్నుమూశారు. అమెరికాలో ఉన్న ఆయన... అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. గణిత శాస్త్రంలో అందించిన సేవలకు గానూ స్టాటిస్టిక్స్ రంగంలో అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నారు. భారత్ ప్రభుత్వం ఆయన్ను పద్మవిభూషణ్‌తో సత్కరించింది.

### స్టాటిస్టిక్స్‌లో నోబెల్ అంతటి గౌరవం...

సీఆర్ రావు .. 75 ఏళ్ల కిందట గణాంక రంగంలో విప్లవాత్మకమైన ఆలోచనలకు బీజం

వేశారు. ఆ రంగంలో నోబెల్ బహుమతికి సమానమైన ఇంటర్నేషనల్ ప్రైజ్ అవ్ స్టాటిస్టిక్స్ 2023 అవార్డును ఆయన అందుకున్నారు. 102 ఏళ్ల వయసులో ఈ ఏడాదే ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. 1945లో కోల్‌కతా మేథమేటికల్ సొసైటీలో ప్రచురితమైన సీఆర్ రావు పరిశోదన పత్రానికి ఈ అవార్డు దక్కింది. ఆయన చేసిన కృషి. ఇప్పటికీ సైన్స్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపుతూనే ఉందని ఇంటర్నేషనల్ ప్రైజ్ ఇన్ స్టాటిస్టిక్స్ ఫౌండేషన్ ఒక ప్రకటనలో తెలిపింది.

### బాల్యమంతా ఏపీలోనే...

సీఆర్ రావు 1920 సెప్టెంబరు 10న బళ్లారి జిల్లా హడగళిలో తెలుగు కుటుంబంలో జన్మించారు. తర్వాత ఆంధ్రప్రదేశ్‌లోని గూడూరు, నూజివీడు, నందిగామల్లో ఆయన బాల్యం గడిచింది. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఎమ్మెస్సీ గణితం చేసిన ఆయన యూనివర్సిటీ ఆఫ్ కోల్‌కతాలో ఎంఏ స్టాటిస్టిక్స్ చేశారు. కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలోని కింగ్స్ కాలేజీలో 1948లో పీహెచ్‌డీ పూర్తి చేశారు. ఇండియన్ స్టాటిస్టికల్





ఇన్‌స్టిట్యూట్‌లో విద్యార్థిగా చేరి అదే సంస్థకు డైరెక్టర్‌గా ఎదిగారు, ఆయన 2020 సెప్టెంబరు 10న వందో పుట్టినరోజు జరుపుకొన్నారు. ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్‌గా పదవీ విరమణ చేసిన అనంతరం అమెరికాలో స్థిరపడిన ఆయన... యూనివర్సిటీ ఆఫ్ బఫెలోలో రీసెర్చ్ ప్రొఫెసర్‌గా సేవలందించారు.

హైదరాబాద్‌లోని సీఆర్ రావు అడ్వాన్స్‌డ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యాథమేటికల్స్, స్టాటిస్టిక్స్ అండ్ కంప్యూటర్ సైన్స్ వ్యవస్థాపకులైన ఆయన 'సేవలు కేవలం స్టాటిస్టికల్ రంగానికే కాకుండా ఎకనమిక్స్, జెనెటిక్స్, ఆంత్రోపాలజీ తదితర రంగాలకూ విశేషంగా ఉపయోగపడినట్లు ఇటీవల వెబినార్‌లో పాల్గొన్న శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. 18 దేశాల నుంచి 39 డాక్టరేట్లు అందుకున్న ఆయన 477 పరిశోధన పత్రాలు సమర్పించారు. 15 పుస్తకాలు రాశారు. 2002లో అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ చేతుల మీదుగా ఆ దేశ అత్యున్నత నేషనల్ మెడల్ ఆఫ్ సైన్స్ పురస్కారం అందుకున్నారు. యూకే ఇంటర్నేషనల్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మ్యాథమేటికల్ సైన్స్, ఇంటర్నేషనల్ బయోమెట్రిక్ సొసైటీకి అధ్యక్షుడిగా పని చేశారు. భారత స్టాటిస్టిక్స్ రంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా ప్రొఫెసర్ రావును భారత ప్రభుత్వం 1968లో పద్మభూషణ్, 2001లో పద్మవిభూషణ్‌తో సత్కరించింది. ఎస్ఎస్ భట్నాగర్ పురస్కారాన్ని కూడా అందుకున్నారు.

### సీఆర్ రావు పరిశోధనలివే...

సీఆర్ రావు తన పరిశోధనలో భాగంగా 1945లో మూడు ప్రాథమిక ఫలితాలను విశ్లేషించారు. ఇవి ఆధునిక. గణాంక విధానానికి మార్గం సుగమం చేయడంతోపాటు సైన్స్‌లో ఈ గణాంక టూల్స్‌ను భారీగా వాడటానికి ఉపయోగపడ్డాయి, ఈ మూడింటిలో మొదటిది, క్రామెర్-రావు లోయర్ బౌండ్. ఇది గణాంక పరిమాణాన్ని అంచనా వేయడంలో అత్యుత్తమ విధానాన్ని సూచించింది. రెండవది రావు-బ్లాక్‌వెల్ సిద్ధాంతం. ఒక అంచనాను మెరుగైనదిగా మార్చడానికి ఉపయోగపడుతోంది. మూడోది సమాచార జామెట్రీ విస్తృతికి కొత్త ఇంటర్ డిసిప్లినరీ ఫీల్డ్ అభివృద్ధి. ఇది డేటా నుంచి సమాచారాన్ని మరింత సమర్థంగా సేకరించేందుకు సహాయపడుతుంది.

# వేరు వేరు చోట్ల బస్సు ప్రమాదంలో 24 మంది మృతి

## నేపాల్ 8, మెక్సికోలో 16 మంది దుర్మరణం

నేపాల్: సెంట్రల్ నేపాల్‌లోని ధాడింగ్ జిల్లాలో బస్సు నదిలోకి పడిపోవడంతో కనీసం 8 మంది ప్రయాణికులు మరణించారు. ఖాట్మండు నుండి 300కి.మీ దూరంలో ఉన్న బెని-హిల్లీ జిల్లాకు వెళుతున్న బస్సు, రాజధానికి సుమారు 60కి.మీ దూరంలో ఉన్న గజూరి వద్ద ప్రమాదానికి గురైంది. గజూరి వద్ద జలపాతం దగ్గర నుంచి బస్సు రోడ్డుపై నుంచి త్రిశూలి నదిలోకి దూసు కెళ్లింది. నదిలో పడడంతో బస్సు సగం నీటిలో మునిగిపోయిందని గాజూరి రూరల్ మున్సిపాలిటీ వైస్ చైర్‌పర్సన్ షర్మిలా బిసురాల్ తెలిపారు.

మెక్సికో: సెంట్రల్ మెక్సికోలో బస్సు ప్రమాదంలో 16మంది మృతి చెందగా, 36 మంది గాయపడ్డారు. వెనిజులా వలసదారులతో వెళ్తున్న బస్సు... కార్గో ట్రక్కును ఢీకొట్టిందని అధికారులు తెలిపారు. వీరిలో



ఎక్కువ మంది వెనిజులాకు చెందిన వారని ప్యూబ్లా ప్రభుత్వం చెప్పింది. ఈ ఘోర రోడ్డు ప్రమాదం మంగళవారం తెల్లవారుజామున సెంట్రల్



మెక్సికోలోని క్యూయాకోపలన్-ఒక్సాకా హైవేపై జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో కనీసం 16 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. వీరిని చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్చారు. బస్సులో వ్యక్తులు ప్రయాణిస్తుండగా ప్రమాదం జరిగినట్లు అధికారులు తెలిపారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే రెస్క్యూ టీం ఘటనాస్థలికి చేరుకుని బస్సులో చిక్కుకున్న వారిని రక్షించారు.

# దళిత ద్రోహి జగన్






దళితులు అత్యధికంగా ఉన్న
**రాజధాని అమరావతిని నాశనం చేశాడు.**

**ఏటా 50 వేల మంది ఎస్సీ నిరుద్యోగ యువతకు**
స్వయం ఉపాధి పథకాల ద్వారా
**లబ్ధి చేకూర్చిన తెలుగుదేశం.**




నాలుగేళ్లలో ఒక్క పైసా ఇవ్వని జగన్




అమరావతికి భూములిచ్చిన
**దళిత రైతులపై అక్రమంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు**
పెట్టించిన దళిత ద్రోహి జగన్